ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను
విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం


ప్రకటనలకు ( అడ్వర్టైస్‌మెంట్ ) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

## యుద్ధంతో బంగారం ధరల షాక్



➤ 2వ పేజిలో..

TUESDAY 03RD MARCH 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 330 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 03 మార్చి 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 330 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

**క్షేమంగానే ఉన్నట్లు సమాచారం అందచేత**



హైదరాబాద్, మార్చ్ 2 (అక్షరం న్యూస్) ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధ జరుగుతోంది. పశ్చిమ ఆసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని మూసేశాయి. దీంతో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దుబాయ్‌లో చిక్కుకుపోయారు. గత ఐదు రోజుల క్రితం ఆయన దుబాయ్ వెళ్లారు. మంత్రి కుటుంబ సభ్యులలో ఒకరికి అకస్మాత్తుగా అనారోగ్యం కలగడంతో, మెరుగైన చికిత్స అందించడం కోసం ఆయన దుబాయ్ వెళ్లినట్లు సమాచారం. చికిత్స పూర్తయిన

➤ మిగతా 2వ పేజిలో..

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

- తెలంగాణ వారి కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చ్ 2(అక్షరం న్యూస్) మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ పౌరులకు సహాయం అందించేందుకు న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే

➤ మిగతా 2వ పేజిలో..



# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

- బయటపడుతున్న మోడీ దుర్మార్గ చర్యలు
- ఇరాన్ లాంటి దుస్థితి భారత్‌కు రాకూడదు
- మోడీ తీరుతో ప్రమాదంలో దేశ పరిస్థితి
- వికారాబాద్ కాంగ్రెస్ సమావేశంలో రాహుల్
- శంషాబాద్‌లో రాహుల్‌కు స్వాగతం పలికిన రేవంత్

వికారాబాద్, మార్చ్ 2(అక్షరం న్యూస్)
ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దుర్మార్గాలన్నీ బయటపడుతున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, రాహుల్ గాంధీ తెలిపారు. మోదీ తప్పులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ సూచించారు. అందుకు కార్యకర్తలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. వికారాబాద్‌లో

➤ మిగతా 2వ పేజిలో..

## రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

➤ 2వ పేజిలో..

## ఇరాన్ దాడులపై ఆగ్రహం..

**యుద్ధానికి సై అంటున్న అరబ్ దేశాలు..!**



హైదరాబాద్, మార్చ్ 2 (అక్షరం న్యూస్) ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయేల్ సంయుక్తంగా చేపట్టిన 'ఆపరేషన్ లయన్స్ రోర్' తీవ్రరూపం దాల్చేలా కనిపిస్తోంది. టెహ్రాన్‌పై క్షిపణుల వర్షం కురిపించి ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని అంతమొందించడంతో ఇరాన్.. ప్రతీకార దాడులను తీవ్రం చేయడమే అందుకు కారణం. ఇరాన్ దాడులతో షాకైన అరబ్ దేశాలు.. అమెరికా, ఇజ్రాయేల్‌తో కలిసి యుద్ధంలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈ విషయాన్ని సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. అమెరికా, ఇజ్రాయేల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ వ్యూహాత్మకంగా అరబ్ దేశాలను లక్ష్యంగా చేసుకుంది. ఆయా దేశాల్లోని అమెరికా స్థావరా లను నేలకూల్చడం కోసం యుద్ధవిమానాలు, క్షిపణులతో దాడులకు తెగబడింది. తమ భూభాగంపై ఇరాన్ దాడులతో కంగుతిన్న అరబ్ దేశాలు ప్రతీకారానికి సిద్ధమవుతున్నా యని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. 'ఇది మాకు అతిపెద్ద ఆశ్చర్యం'

➤ మిగతా 2వ పేజిలో..

## బాన్సువాడ ఘటన దురదృష్టకరం

- హిందువులంతా ఐక్యంగా పోరాడాలి
- హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూల్చేస్తున్నారు
- ఖమ్మంలో పేదల ఇళ్లను కూల్చి రోడ్డున పడేశారు
- కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శలు




కామారెడ్డి: మార్చ్ 2 (అక్షరం న్యూస్) హిందూ ధర్మ పరిరక్షణ కోసం అందరం కలిసి పోరాడాల్సిన సమయం వచ్చిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఇటీవల బాన్సువాడలో జరిగిన ఘటన దురదృష్టకరమని చెప్పారు. కామారెడ్డిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను ప్రభుత్వం కూల్చేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పెద్దలతో బేరసారాలు కుదుర్చుకుని వారి జోలికి వెళ్లడం లేదన్నారు. మూసీ ఒడ్డున గాంధీ విగ్రహం పేరిట, ఖమ్మంలోని భూదాన్ భూముల్లో పేదల ఇళ్ల కూల్చివేతలు చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బఫర్ జోన్‌లో ఎన్ని ఇళ్లున్నాయి? ఎన్ని కూల్చారు? అనే దానిపై చర్చకు సిద్ధమా? అని బండి సంజయ్

➤ మిగతా 2వ పేజిలో..

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

**విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు**



హైదరాబాద్, మార్చ్ 2(అక్షరం న్యూస్) జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్ట్ ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. కేసీఆర్, హరీశ్ రావు, ఎస్కే జోషి, ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన ఈ పిటిషన్లపై ఇవాళ ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వి, జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తరఫున నిరంజన్ రెడ్డి వాదనలు వినిపించారు. పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై

➤ మిగతా 2వ పేజిలో..

## అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

- ఎక్స్‌వేటర్లతో ఇసు క తవ్వకాలే నిదర్శనం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, మార్చ్ 2 (అక్షరం న్యూస్) మేడిగడ్డ బ్యారేజీపై కుట్రలు చేసింది చాలదన్నట్టు, అన్నారం బ్యారేజీని కూల్చేందుకు కుతంత్రాలకు తెరతీశారా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నిబంధన లకు పాతరేసి ఏకంగా బ్యారేజీ కిందే భారీ ఎక్సవేటర్లతో ఇసుక తవ్వకాలు జరపడం దుర్మార్గమే కాదు.. అతిపెద్ద నేరమని అన్నారు. బ్యారేజీ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టకూడదన్న రూల్స్ ను బ్రేక్ చేసిన మాఫియాపై వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏకంగా బ్యారేజీని బలహీనపరిచి బీఆర్ఎస్ పై బురదజల్లే పన్నాగాలపై సమగ్ర విచారణ జరిపి

➤ మిగతా 2వ పేజిలో..

# జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్‌లు పెంచాలి

- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఈమేరకు తీర్మానం చేయాలి
- ఎస్సీ ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు దక్కాలి
- విద్య, ఉద్యోగాల్లోనే కాదు ఉప కులాలకు రాజకీయ రిజర్వేషన్లు సైతం దక్కాలి
- ఎస్సీ రిజర్వేషన్ల పెంపునకు జాగృతి దళిత సంఘాలతో కలిసి ఉద్యమిస్తుంది



- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఎస్సీ ఉప కులాల నేతలతో సమావేశం

హైదరాబాద్, మార్చ్ 2 (అక్షరం న్యూస్) రాష్ట్రంలో ఎస్సీల జనాభా 15 శాతం నుంచి 18 శాతానికి పెరిగినట్టు గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేతో పాటు ప్రస్తుత ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల గణనలో స్పష్టం అయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారు అన్నారు సోమవారం బంజారా హిల్స్‌లోని

➤ మిగతా 2వ పేజిలో..

# యుద్ధంతో బంగారం ధరల షాక్

**ఏకండా తొమ్మిదిన్నర వేలు పెరుగుదల**

న్యూఢిల్లీ,మార్చి2 బంగారం ధరలు కొనుగోలుదా రులకు భారీ షాక్ ఇచ్చాయి. ఇరాన్ పై అమెరికా- ఇజ్రాయెల్ దాడుల అనంతరం అమాంతం వీటి రేట్లు పెరిగాయి. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న సంఘర్షణలే ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. పెట్టుబడుల భద్రత కోసం పెట్టుబడిదారులు బంగారం, వెండి వంటి సురక్షిత ఆస్తులను ఆశ్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో మార్కెట్ అస్థిరంగా కొనసాగే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. గత వారం 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు ఏకంగా 9,430 రూపాయల మేర ప్రియం కాగా, 22 క్యారెట్ల బంగారం ధరలో 8,550 రూపాయల పెరుగుదల నమోదైంది. వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. వారం ముగిసేసరికి రికార్డు స్థాయికి చేరుకుంటాయనే అంచనాలు ఉన్నాయి. రూ. 1,75,000 నుండి 1,80,000 రూపాయల వరకు వెళ్లచ్చు. మల్టీ కమోడిటీ ఫ్యూచర్స్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర 3.15 శాతం పెరిగింది. ప్రారంభ ట్రేడింగ్ లో రాకెట్ లా దూసుకెళ్లింది ఏకంగా 1,67,217 రూపాయలకు చేరింది. ఆ తర్వాత ఇది ఎక్కడా ఆగలేదు. 3.25 శాతానికి ఎగబాకింది. 1,68,000 వరకూ వెళ్లింది. ఈ మధ్యకాలంలో ఈ స్థాయిలో బంగారం రేట్లు పెరగడం ఇదే తొలిసారి. కిలో వెండి ధర కూడా ఒక్కసారిగా జంప్ అయింది. 2.92 శాతం మేర పెరుగుదల కనిపించింది ఇందులో. రూ. 2,90,900 నుండి రూ. 2,93,887 వరకు పెరిగింది. అంతర్జాతీయ కామిక్స్ మార్కెట్‌లో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 5,350 డాలర్ల మార్కును అధిగమించింది.. 5,345.50 నుండి రెండు శాతం మేర పెరుగుదలతో 5,351.60 వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర కూడా ఔన్సుకు 0.81 నుండి 1.08 శాతం అంటే 94.30 డాలర్ల వరకు పుంజుకుంది. అంతర్జాతీయంగా వీటి రేట్లకు ఏ స్థాయిలో డిమాండ్ పెరిగిందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు.

# అన్నారం బ్యారేజీ కూల్చివేతకు కుట్రలు

➢ మొదటి పేజీ తరువాయి

బాధ్యులను కఠినంగా శిక్షించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసేందుకు నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ చేస్తున్న అరాచకపర్వాన్ని అన్నదాతలు క్షమించే ప్రసక్తే లేదని అన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి అన్నారం బ్యారేజి పిల్లర్ల వద్ద ఇసుక తవ్వకాలు చేసి బ్యారేజీని రేవంత్ సర్కార్ ప్రమాదంలోకి నెడుతుందని తెలిపారు. ఇది ఖచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టును దెబ్బతీసే కుట్రే అని ఆరోపించారు. పట్టపగలే, నిస్సిగ్గుగా అన్నారం బ్యారేజ్ నుండి కాంగ్రెస్ నాయకుల ఇసుక మాఫియా ఇసుకను తోడేస్తుందని మండిపడ్డారు. తెలంగాణ వనరులను కాంగ్రెస్ పార్టీ ఎలా కొల్లగొడుతుందో చెప్పడానికి ప్రత్యక్ష ఉదాహరణ ఇది అని చెప్పారు.కాళేశ్వరం బ్యారేజీలకు ఏమైనా జరిగితే పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీదే అని కేటీఆర్ స్పష్టం చేశారు. అందినకాడికి దోచుకో.. దొరికినకాడికి అమ్ముకో.. ఇవే తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా పాలన సూత్రాలు అని వ్యాఖ్యానించారు. తెలంగాణను నిలువు దోపిడి చేస్తున్న కాంగ్రెస్ నాయకులారా.. ప్రజలు మీ భరతం పట్టే రోజు అతి దగ్గరలోనే ఉంది.. ఖబడ్దార్ అని హెచ్చరించారు

# దుబాయ్‌లో చిక్కుకున్న మంత్రి తుమ్మల

➢ మొదటి పేజీ తరువాయి

తర్వాత తిరిగి రావాలని భావిస్తున్న సమయంలో పశ్చిమ ఆసియాలో యుద్ధం తీవ్ర రూపం దాల్చింది. దీంతో ఆయన దుబాయ్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇరాన్, ఆదివారం అర్థరాత్రి దుబాయ్ ఎయిర్ పోర్ట్ లోని టెర్మినల్ - 3 సమీపంలో క్షిపణి దాడులు జరినట్లు సమాచారం. భద్రతా కారణాలతో అక్కడ ప్రభుత్వం విమానా రాకపోకలు నిలిపివేశాయి. దీంతో మంత్రి తుమ్మల అక్కడే చిక్కుకుపోయారు.

దుబాయ్ ఎయిర్‌పోర్ట్‌పై ఇరాన్ దాడుల నేపథ్యంలో అన్ని విమానాలను అక్కడ ప్రభుత్వం రద్దు చేయడంతో మంత్రి తుమ్మల దుబాయ్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, తాను సురక్షితంగా ఉన్నానని, ఎయిర్ పోర్టు క్లియరెన్స్ ఇచ్చే వరకు ఇండియా తిరిగి రాలేని పరిస్థితి అని అన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని తుమ్మల తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

➢ మొదటి పేజీ తరువాయి

కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ చర్య తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. మధ్యప్రాచ్యం ప్రాంతంలో ఏర్పడుతున్న పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం సమగ్రంగా పర్యవేక్షిస్తోంది. తెలంగాణ భవన్‌లోని సీనియర్ అధికారులు.. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదుల దృష్ట్యా.. తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు 24ణ7 కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఏవైనా ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. మధ్యప్రాచ్యం పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధంగా ఉందని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

# జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్‌లు పెంచాలి

తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఎస్సీ ఉప కులాల నాయకులతో సమావేశం అయ్యారు. పెరిగిన ఎస్సీల జనాభాకు అనుగుణంగా ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలి.. ఇందుకోసం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే తీర్మానం తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు ఎస్సీ వర్గీకరణ అమలు చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం చేపట్టే జనగణన పూర్తి అయి అధికారికంగా లెక్కలు ప్రకటించిన తర్వాత ఎస్సీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించిందని గుర్తు చేశారు దానికి అనుగుణంగా రిజర్వేషన్ ల పెంపునకు అసెంబ్లీ లో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు ఎస్సీ ఉప కులాలకు విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయ రంగంలోనూ రిజర్వేషన్లు దక్కాల్సిన అవసరం ఉందన్నారుఎస్సీ ఉప కులాలతో కలిసి రిజర్వేషన్ల పెంపు సహా వారి సమస్యల పరిష్కారం కోసం జాగృతి ఉద్యమిస్తుందని తెలిపారుఎస్సీ ఉప కులాల్లో కొన్ని కులాలకు క్యాస్ట్ సర్టిఫికెట్ల జారీలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో 20 ఎస్సీ ఉప కులాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మోదీ దుర్మార్గాలపై యుద్ధం చేయాలి

➢ మొదటి పేజీ తరువాయి

పీఏసీ సభ్యులతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాహుల్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. దేశంలో నెలకొన్న పరిస్థితులపై సమావేశంలో మాట్లాడిన రాహుల్ గాంధీ.. యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇరాన్ లాంటి పరిస్థితులు దేశానికి రాకుండా ఉండాలన్నారు. మోదీ ప్రభుత్వ చర్యల వల్ల ఇండియాలో యుద్ధం వచ్చే పరిస్థితులు వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇండో-అమెరికన్ ట్రేడ్ డీల్‌తో ప్రమాదం ఉందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో పార్టీ.. ప్రభుత్వం కలిసి మంచిగా పనిచేస్తున్నాయని రాహుల్ పేర్కొన్నారు. సామాజిక అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని పార్టీ సీనియర్ నేత వీహెచ్ కోరగా.. అందుకు రాహుల్ సమ్మతి తెలిపారు. సమావేశంలో రెండు తెలుగు రాష్ట్రాల పీఏసీ సభ్యులు పాల్గొన్నారు. రాహుల్ గాంధీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్, మహేష్ గౌడ్, వైఎస్ షర్మిల తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, కేసీ వేణుగోపాల్.. ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి అనంతగిరి హరితా రిసార్ట్స్‌కు బయలుదేరారు. అక్కడ జరుగుతున్న డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో పాల్గొనన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, తెలంగాణ, ఏపీ పీసీసీ చీఫ్‌లు మహేశ్‌కుమార్ గౌడ్, షర్మిలతో పాటు ముఖ్యనేతలు హాజరయ్యారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళికబద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై నేతలతో రాహుల్ చర్చించారు. గత 9 రోజులుగా ఏపీ, తెలంగాణ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్కడ కొనసాగుతోంది. అంతకుముందు ఉదయం ఏఐసీసీ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న రాహుల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇరువురూ వికారాబాద్ జిల్లాకు బయలుదేరారు. వికారాబాద్ ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రాంగణంలో పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి రాహుల్ గాంధీ హాజరు అయ్యారు. ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. సమావేశంలో ప్రస్తుత రాజకీయ అంశాలు, పార్టీ బలోపేతం తదితర కీలక విషయాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులను ఖరారు చేసే అవకాశం ఉంది. రాజ్యసభ రేసులో అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి, చిన్నారెడ్డి, వీహెచ్, దొమ్మటి సాంబయ్య, బెల్లయ్య నాయక్, హజ్మతుల్లా హుస్సేన్ ఉన్నారు. వికారాబాద్ చేరుకున్న కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మంత్రి వివేక్ వెంకటస్వామి స్వాగతం పలికారు. హెలిప్యాడ్ దగ్గర బొకేతో స్వాగతం పలికిన మంత్రి వివేక్ రాహుల్ గాంధీని శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, సునీతారావులు రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. సమావేశంలో సంస్థాగతంగా పార్టీ బలోపేతంపై రాహుల్ గాంధీ చర్చించినట్లు సమాచారం. రాహుల్ గాంధీతో పాటు కేసి వేణుగోపాల్ సమావేశంలో పాల్గొన్నారు.

# రాహుల్‌ను ప్రధాని చేయడమే మన కర్తవ్యం

- అందుకోసం కలసికట్టుగా పనిచేద్దాం
- రాహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమం
- డిసిసి అధ్యక్షులు శిక్షణ శివిరం ముగింపులో సిఎం రేవంత్

వికారాబాద్,మార్చి2:లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యమని తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశం కోసం రాహుల్ ప్రధాని కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇందుకోసం మనమంతా కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మోడీ వల్ల దేశానికి తీరని నష్టం జరుగుతోందన్నారు. రాషహుల్ ప్రధాని అయితేనే దేశానికి క్షేమమని అన్నారు. వికారాబాద్ వేదికగా తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా ముగింపు సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతోపాటు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో తానెప్పుడూ పైరవీలు చేయలేదన్నారు. గతంలో ప్రజాసమస్యలపై గళం విప్పిన తనపై కేసులు నమోదు చేశారని గుర్తు చేసుకున్నారు. ఆదివారం సైతం తాను కోర్టుకు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. ఈ 19 ఏళ్లలో జడ్పీటీసీ నుంచి తాను సీఎం అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో పార్టీ పదవులు సైతం నిర్వహించానని చెప్పారు. ఎమ్మెల్యేగా తాను మంచి అనుభవం పొందానన్నారు. తనపై అనేక కేసులు పెట్టారని.. పరువు నష్టం దావాలు కూడా వేశారని పేర్కొన్నారు. దేశం కోసం, తమ కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పేర్కొన్నారు. సోనియా గాంధీ పేరుతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చామని వివరించారు. ఐదేళ్లు చేసిన పోరాటాల వల్ల రాహుల్ గాంధీ ప్రధాన ప్రతిపక్ష నేత అయ్యారని వివరించారు. దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. దేశంలో అనేక సమస్యలపై రాహుల్ గాంధీ పోరాటం చేశారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఇచ్చిన నేతగా సోనియా పేరు చిరస్తాయిగా ఉంటుందని అన్నారు. త్యాగాలు చేసిన కుటుంబం వారిదని అన్నారు.

# ఇగోలు పక్కన పెట్టి పనిచేయండి

- ఒక్కొక్కరు మరో పదిమంది లీడర్లను తయారు చేయాలి
- మార్ష్ ఆర్ట్స్ రూపంలో క్లాస్ చెప్పిన రాహుల్ గాంధీ
- రాహుల్‌ను ప్రత్యేకంగా కలిసిన సీతక్క



వికారాబాద్,మార్చి2 ఇగోల కంటే పార్టీ ముఖ్యమని స్పష్టం రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. డీసీసీ అధ్యక్షులు.. మరో పదిమందిని తయారు చేయాలని, పని చేస్తున్న వారిని గుర్తించాలని రాహుల్ గాంధీ వెల్లడించారు. ఇండియా ఎదుర్కొంటున్న సమస్యలపై ఏఐసీసీ అగ్రనేత వివరించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు విజయవంతంగా ముగిశాయి. అనంతగిరి హరితా రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మార్షల్ ఆర్ట్స్ చేస్తూ డీసీసీ అధ్యక్షులకు క్లాస్ చెప్పారు రాహుల్. జియు జిట్సు అనే మార్షల్ ఆర్ట్‌లో మెళకువలను డీసీసీ అధ్యక్షులకు వివరించారు. మార్షల్ ఆర్ట్స్‌ను వ్యక్తిగత జీవితంలో అన్వయించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ఐడియాలజీపై క్లాస్ చెప్పారు. నాయకులు తమ అహంకారాన్ని పక్కన పెట్టి పని చేయాలని రాహుల్ సూచించారు. పాకిస్థాన్‌కు చైనా మద్దతు ఇస్తోందని.. ఇరాన్ వెనక చైనా, రష్యా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మోదీ పూర్తిగా సరెండర్ అయ్యారని.. ట్రంప్‌కు వ్యతిరేకంగా మోదీ పని చేయలేరని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతులు ముగియడంతో వికారాబాద్ నుంచి హెలికాప్టర్‌లో శంషాబాద్ వెళ్ళారు. అక్కడి నుంచి ఏఐసీసీ అగ్రనేత ఢిల్లీకి బయలుదేరి వెళతారు. ఇదిలావుంటే లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ వికారాబాద్ పర్యటన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మర్యాదపూర్వకంగా కలిశారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి కొండల్లోని హరిత రిసార్ట్స్‌లో తెలంగాణ, ఆంధప్రదేశ్ డీసీసీ అధ్యక్షుల 10 రోజుల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆయనతో రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ బలోపేతంపై చర్చించినట్లు తెలిసింది.

# బాన్సువాడ ఘటన దురదృష్టకరం

➢ మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆయన పర్యటన పాకెట్ మనీ కోసమేనా అని ప్రశ్నించారు. గాంధీ కుటుంబానికి కాంగ్రెస్ రూ.10 వేలకోట్లు ఇవ్వ గలదని సీఎం రేవంత్ రెడ్డే చెప్పారన్నారు. ఒక్క తెలంగాణ నుంచే వెయ్యి కోట్లు గాంధీ కుంబానికి వెళ్తాయని ఆరోపించారు. కామారెడ్డి బాన్సువాడలో జరిగిన కలహాలలో జైలుకి పోయిన బాధితుల కుటుంబ సభ్యులను బండి సంజయ్ పరామర్శించారు. ముఖ్యమంత్రి బలిసినోడిని వదిలి పెట్టి నిరుపేదల జోలికి పోతున్నారు. రాహుల్ గాంధీ చేస్తున్నది రాజకీయ పర్యటనా? లేక కలెక్షన్ల సమీక్షనా? అని రాష్ట్రం చూస్తుందని అన్నారు. హైదరాబాద్ లో ఫాతిమా కళాశాలను వదిలి పెట్టి ఖమ్మంలో కళాశాలలను కూల్చిన గొప్పతనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది. రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల జోలికి వస్తె అదే బోల్డోజర్లు తీసుకుని నీపైకి వస్తాం. గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయక పోయినా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మనం తీసుకున్న తప్పుడు నిర్ణయం వల్లనే మనం ఈ గోస పడుతున్నాం. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మనం ఆలోచించి ఓటు వేయాలి. కామారెడ్డిలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డిపై దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ దాడులు చేస్తే మేము సహించి ఊరుకోవడానికి బిఆర్ఎస్ నాయకులం కాదు. దేశంలో 20 రాష్ట్రాల్లో మేము అధికారంలో ఉన్నాం. అరాచకాలు, కూల్చివేతలు వెంటనే మానండి, ఇలాంటివి పునరావృతం అయితే మా ప్రణాళిక మేము సిద్ధం చేసుకుంటాం. గత 9 రోజులుగా వికారాబాద్ జిల్లా అనంతగిరి గుట్టల్లో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం కొనసాగు వేశంలో పాల్గొని డీసీసీ అధ్యక్షులు, ముఖ్య నేతలకు దిశా నిర్దేశర చేసేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ ఇక్కడికి వచ్చారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ కా ర్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ రాహుల్ను ఉద్దేశిం చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై వాదనలు

➢ మొదటి పేజీ తరువాయి

అభ్యంతరం వ్యక్తం చేస్తూ కేసీఆర్ తరుపున లాయర్లు వాదనలు వినిపించారు. సాక్షులు ఎవరైనా పిటిషనర్ కు వ్యతిరేకంగా స్టేట్మెంట్ ఇస్తే అప్పుడు నోటీస్ జారీ చేసి వారి వాదన వినాలని చట్టం చెబుతుందని కేసీఆర్ తరపు న్యాయవాది వెల్లడించారు. నివేదికలో తీవ్ర ఆరోపణలు చేయడం , పిటిషనర్ పరువు, కీర్తికి నష్టం కలిగేలా చేయడం సరైంది కాదని హైకోర్టుకు తెలిపారు. దే సమయంలో ప్రభుత్వ తరఫు న్యాయవాదులు కూడా పలు అంశాలను ప్రస్తావించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో ఏం జరిగిందో తెలుసుకునే హక్కు ప్రభుత్వానికి ఉంది. కేసీఆర్, హరీశ్ రావుకు విచారణ కమిషన్ తగిన అవకాశం ఇచ్చింది. తన విధులు నిర్వహించడం లో స్మిత సబర్వాల్ విఫలం అయ్యారని నివేదిక లో ఉంది' అని ప్రభుత్వం తరఫు లాయర్లు హైకోర్టు ధర్మాసనంకు తెలియజేశారు. ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నం 2.15 కి వాయిదా వేసింది.

# ఇరాన్ దాడులపై ఆగ్రహం..

అని ఆయన పేర్కొన్నారు.సోమవారం సీఎన్ఎన్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. 'ఇరాన్ సైన్యం అరబ్ దేశాలను టార్గెట్ చేసింది. బహ్రెయిన్, జోర్డాన్, కువైట్, ఖతార్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్.. దేశాలపై క్షిపణులతో దాడులకు తెగబడింది. హోటళ్లు, ఇళ్లపై ఇరాన్ బాంబులు వేసింది. దాంతో.. ఆగ్రహించిన ఈ దేశాలు ఇరాన్‌కు బుద్ధి చెప్పాలనుకుంటున్నాయి. అందులో భాగంగానే మాతో కలిసి యుద్ధంలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నాయి. ఇదంతా మాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. అయితే.. 'మేము ఈ యుద్ధాన్ని ఆరంభించాం' అని వారితో చెప్పాం. అందుకు వారు.. 'మేము కూడా పోరాడుతాం' అని అంటున్నారు. వారు చాలా ఆగ్రహావేశాలతో ఫైటింగ్ చేస్తున్నారు. కానీ, ఈ యుద్ధంలో అరబ్ దేశాలు పాల్గొనేది తక్కువే' అని వెల్లడించారు.సుప్రీం లీడర్ ఖమేనీని హతం చేసిన అనంతరం ఆపరేషన్ లయన్స్ రోర్ విజయవంతమైందని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. తమ విజయాన్ని ఎవరూ నమ్మలేకపోతున్నారని ఆయన తెలిపారు. తమ సైనిక దాడుల్లో ఇరాన్‌కు చెందిన 48 మంది నాయకులు హతమయ్యారని అమెరికా అధ్యక్షుడు వెల్లడించారు. ఒక్క షాట్‌లోనే ఖమేనీ సహా పలువురు కీలక నేతలను అంతమొందించామని ఆదివారం ట్రంప్ పేర్కొన్నారు.

# కార్మికులను సంస్థలో విలీనం చేయాలి

**సిఐటియు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి: చంద్రారెడ్డి డిమాండ్**

**కామారెడ్డి ఎస్ ఈ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా**



కామారెడ్డి జిల్లా/కామారెడ్డి/ఎల్లారెడ్డి/మార్చ్ 2/అక్షరంన్యూస్:తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూని యన్ కామారెడ్డి సర్కిల్ కమిటీ ఆధ్వర్యం లో అన్మాండ్ వర్కర్లను (మ్యాన్ పవర్ లేని వర్కర్లు ) సంస్థలోవిలీనంచేసుకోవాలని సో మవారం మధ్యాహ్న భోజన విరామ సమ యంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా కా ర్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగాహాజరైన రాష్ట్ర డిప్యూ టీజనరల్ సెక్రెటరీ సింగిరెడ్డిచంద్రారెడ్డి మా ట్లాడుతూమనకంపెనీపరిధిలోపని చేస్తున్న అన్మాండ్ కార్మికులు గతంలోసుమారు 16 07 మంది ఉండేవారని అందులో కొందరు మృతి చెందగా మరికొంత మంది అంగవైక ల్యంవల్ల1500లకు తగ్గారని వీరిని కంపెనీ పరిధిలో విలీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు గతంలో అన్మాండ్ /కట్టర్ గా పని చేస్తున్న వారిని 2017లో టీజీఎస్ పిడి సి ఎల్ లో ఆర్టిజన్లుగా గుర్తించినప్పటికీ టీజీ ఎన్ పిడిసిఎల్ లోఅన్మాండ్ కార్మికులను ఆ ర్టిజన్లుగాగుర్తించలేదనికార్మికులు ప్రభు త్వంపై కంపెనీపై ఎంతో ఆశతో ఉన్నందున టిజిఎన్ పిడిసిఎల్ లో పనిచేస్తున్న కార్మికు లను వెంటనే సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు1998 సంవత్సరంలో వి ద్యుత్ సంస్థలో పనిచేసిన విలేజ్ ఎలక్ట్రిసి టీ వర్కర్ లను కాంట్రాక్టు కార్మికులుగా 20 02 సంవత్సరంలోబిపిఎంఎస్ నెం36-37 ప్రకారము కాంట్రాక్ట్ జూనియర్ లైన్మెన్ గా విలీనంచేసుకున్నారని తర్వాత 2006 సం వత్సరంలో 7114 జెఎల్ఎం పోస్టులకు నో టిఫికేషన్ ఇచ్చినందున ఈ పోస్టులన్ని సం స్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులతోనే భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్ర మంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రవి మోహన్ జిల్లా సెక్రెటరీ జిల్లా కమిటీ సభ్య లు గంగాధర్ సునీల్ గౌడ్ రాఘవచారి దా వీద్ రాజుడివిజన్ కమిటీసభ్యులు అన్మాం డ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 2/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ నూత న చైర్మన్ పద్మ శ్రీకాంత్ ను ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ లక్ష్మీనారాయ ణ అధ్యాపక బృందంతోసోమవారం ముని సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకం గా కలిసిశాలువాకప్పి ఘనంగా సన్మానిం చారు ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా ఏక గ్రీవంగాఎన్నికైనందుకుఆయనకు ఈ సంద ర్భంగా అభినందించారు ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ ఎరుకలదశరథం కాం గ్రెస్ పార్టీ నాయకులు మత్తమాల ప్రశాంత్ గౌడ్ మంచిర్యాల విద్యాసాగర్ మాజీ మం డల కోఆప్షన్ మెంబర్ రఫీక్ ఉన్నారు

## శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా ఘన నివాళి



ఓదెల/ పెద్దపల్లి మార్చి 02(అక్షరం న్యూస్)

సోమవారం ఓదెల మండలం కొలనూరు రైల్వే గేట్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు 89వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నివాళు లు అర్పించారు. కొవ్వొత్తులు వెలిగించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన శ్రీపాదరావు తన జీవితాంతం ప్రజాసేవకే అంకితమై పనిచేశారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యులై సేవలందించిన మహానేత అని కొనియాడారు. సాధారణ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపిన నిబద్ధత ఆదర్శప్రాయమని, ప్రజల మధ్యే జీవించి ప్రజాసేవలోనే ఆయన జీవితం ముగిసిందని స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో గాజుల శివశంకర్, సాతూరి రాజేశం, కందుల అశోక్ పటేల్, కర్క మోహన్ రెడ్డి, బండారి చంద్రయ్య పటేల్, వేల్పుల కృష్ణస్వామి యాదవ్, కాసారపు నాగేంద్రబాబు, మాడిశెట్టి శంకరయ్య, జిగురు రాజేందర్, మాటూరి ఎల్లయ్య, జెట్టి కుమార్, దరిపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపాదరావు స్మరణలో.. కాలినడకన అల్లాడి రఘునాథరావు తిరుమల యాత్ర



కరీంనగర్, తిమ్మాపూర్ మర్చి 02 (అక్షరం న్యూస్)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా వారి పట్ల ఉన్న గౌరవంతో, ఆయన తనయుడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై ఉన్న వీరాభిమానంతో తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామస్తుడు అల్లాడి రఘునాథరావు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కాలినడకన దర్శించుకున్నారు. శ్రీపాదరావు నాడు అందించిన ఆదర్శవంతమైన పాలనను, నేడు శ్రీధర్ బాబు అదే స్ఫూర్తితో కొనసాగిస్తున్నారని రఘునాథరావు కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రీధర్ బాబు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అలాగే దుద్దిళ్ల కుటుంబ సభ్యులందరూ నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఆయన శ్రీవారికి మొక్కు చెల్లించుకున్నారు.

## ప్రశాంతంగాకొనసాగుతున్నఇంటర్మీడియట్ పరీక్షలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ మార్చి 2/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఇంటర్మీ డియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతు న్నాయని పరీక్ష కేంద్రాల సిఎస్ డిఓలు తెలి పారు సోమవారం ప్రభుత్వ జూనియర్ కళా శాల పరీక్ష కేంద్రంలో ఇంటర్ మొదటి సంవ త్సరం మ్యాథ్స్ బాటని పొలిటికల్ సైన్స్ ప రీక్షకు 280మంది విద్యార్థులుపరీక్ష రాయా ల్సి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరై నట్లు ఆదర్శ పాఠశాల/కళాశాల పరీక్ష కేం ద్రంలోఇంటర్ మొదటిసంవత్సరం మ్యాథ్స్ బాటని పొలిటికల్ సైన్స్ పరీక్షకు 256 మం ది విద్యార్థులుపరీక్ష రాయాల్సిఉండగా 12 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజర్ అయి నట్లు ప్రిన్సిపల్ గాంధీ చీఫ్ సూపరింటెం డెంట్ రాజశేఖర్ డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప ద్మ తెలిపారు జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఇంటర్మీడియట్ బోర్డ్ స్టేట్ అబ్జర్వ ర్లు బి రమేష్ అబ్దుల్ నబీ ఆదర్శ పాఠశా ల/కళాశాల పరీక్ష కేంద్రాన్ని డెక్ మెంబర్ యకీనుద్దీన్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చే సినట్లు తెలిపారు

## డీసీసీ అధ్యక్షుల శిక్షణ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విపక్ష నేత రాహుల్ గాంధీ...

**రాహుల్ గాంధీ ను మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకులు.**




వికారాబాద్ జిల్లా / వికారాబాద్ టౌన్ / మార్చ్ 2 / అక్షరం న్యూస్ - :

వికారాబాద్ సమీపంలోని అనంతగిరి హిల్స్ లో గత తొమ్మిది రోజులుగా నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ డిసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విపక్ష నేత రాహుల్ గాంధీ. భావి భారత ప్రధాని అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్న రాహుల్ గాంధీ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న కుటుంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు జరిగిన ఈ భేటీలో జిల్లాలో పార్టీ బలోపేతం, గ్రామ స్థాయిలో సంస్థాగత నిర్మాణం, రానున్న ఎన్నికల వ్యూహాలపై చర్చించినట్లు తెలిసింది.శిక్షణ శిబిరం ముగింపు సమావేశంలో పార్టీ పునర్నిర్మాణం, క్రమశిక్షణ, ప్రజా సమస్యలపై పోరాటం వంటి అంశాలపై మార్గదర్శకాలు ఇచ్చిన రాహుల్ గాంధీ. రాహుల్ గాంధీనీ కలిసిన అనంతరం జిల్లా కాంగ్రెస్ నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్, మరియు విశ్వనాథన్, సచిన్ సావంత్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిలు పలక్ వర్మ , తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు.

## నూతన మునిసిపల్ పాలకవర్గానికి ఘన సన్మానం





కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/మార్చి 2/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మున్సిపల్ నూత న చైర్మన్ పద్మ శ్రీకాంత్ వైస్ చైర్ పర్సన్ మ త్తమాల భాగ్యవతి వార్డు కౌన్సిలర్లతో పా టు మునిసిపల్ కమిషనర్ మహేష్ లను టీఎన్జీవోస్ (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీ సర్స్ యూనియన్)ఎల్లారెడ్డితాలూకా యూనిట్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ ఎల్లారె డ్డి యూనిట్ అధ్యక్షుడు మహిపాల్ ఆధ్వ ర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాల యంలో శాలువాలతో ఘనంగా సన్మానించా రుఈ సందర్భంగా టీఎన్జీవోస్ అధ్యక్షుడు మహిపాల్ మాట్లాడుతూమున్సిపల్ చైర్మ న్ పద్మ శ్రీకాంత్ వైస్ చైర్మన్ మత్తమాల భా గ్యవతిలనాయకత్వంలో ఎల్లారెడ్డి పట్టణం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సా గాలని ఆకాంక్షించారు పట్టణ అభివృద్ధి పా రిశుద్ధ్యం మౌలిక వసతుల విస్తరణ ప్రజా సంక్షేమకార్యక్రమాలలోఉద్యోగుల తరపున సంపూర్ణసహకారంఅందిస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో యూనిట్ కోశాధికారియు రవీందర్ ఉపాధ్యక్షుడు--× జి రాజాగౌడ్ ఉ పాధ్యక్షుడు--×× జె శ్రీకాంత్ మహిళా ఉపా ధ్యక్షురాలు జె వసంత లక్ష్మి మహిళా సం యుక్త కార్యదర్శి డిస్వాతి ఆర్గనైజింగ్ సెక్ర టరీ మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే కూనంనేని

- **కొత్తగూడెం అభివృద్ధిపై కలెక్టరుకు వివరించిన శాసనసభ్యులు.**
- **జిల్లా సమస్యలు సమస్యలను వివరించిన ఎమ్మెల్యే.**
- **ప్రజా సమస్యల పరిష్కారంలో సహకరించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి.**



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మార్చ్ 2 / అక్షరం న్యూస్ - : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన అంకిత్'ను సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్'లు కలెక్టర్‌కు పూలబొకే అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ భేటీలో ప్రధానంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ప్రస్తుత పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు. జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో కొత్తగూడెంను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లాలని వారు ఆకాంక్షించారు. పాలనలో, సమస్యల పరిస్కారం మరింత వేగం పెరుగుతుందని కూనంనేని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ భౌగోళిక పరిస్థితులు, పారిశ్రామిక ప్రాముఖ్యతను కలెక్టర్‌కు వివరించిన ఎమ్మెల్యే, ప్రజా సమస్యలపై ఎల్లవేళలా స్పందించాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## జితేష్ వి పాటిల్ సేవలు ప్రశంసనీయం

**జితేష్ వి పాటిల్ తన పదవీ కాలంలో జిల్లా అభివృద్ధికి విశేష సేవలందించారు..ఎమ్మెల్యే కూనంనేని.**

**కొత్త కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో జిల్లా పాలన మరింత పారదర్శకంగా సాగాలి...ఎమ్మెల్యే కూనంనేని.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / మార్చ్ 2 / అక్షరం న్యూస్ - :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి తన పదవీకాలంలో విశేష కృషి చేసిన మాజీ కలెక్టర్ జీటేష్ వి. పాటిల్ సేవలు ప్రశంసనీయం అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న జితేష్ వి పాటిల్ మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు.

ఐడీఓసి కార్యాలయంలో నిర్వహించిన కలెక్టర్ల స్వాగత--వీడ్కోలు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా అభివృద్ధి కోసం అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఒక టీమ్‌లా పనిచేస్తేనే ప్రజలకు ఫలితాలు త్వరగా అందుతాయని ఆయన అభిప్రాయపడ్డారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ అంకిత్ ఆధ్వర్యంలో జిల్లా పాలన మరింత పారదర్శకంగా సాగాలని, ప్రజలకు అందుబాటులో ఉండే పరిపాలన అందించాలని సూచించారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న సామాన్య ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధిని వేగవంతం చేయాలని, భద్రాద్రి జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరం కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కొత్త కలెక్టర్‌కు తమవంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే. సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవలో అంకుబాబు ముద్ర అభినందనీయం

- **సుదీర్ఘ కాలం సమర్థవంతంగా సేవలు అందించిన ఎంపీడీవో అంకుబాబు.**
- **కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.**

భద్రాద్రి కొత్తగూడెం /కొత్తగూడెం/లక్ష్మీదేవిపల్లి / మార్చ్ 2 / అక్షరం న్యూస్ - : ఎంపీడీవోగా ప్రజా సేవలో అంకుబాబు అభినందనీయుడని, ప్రభుత్వ శాఖల అధికారులు తన పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలే శాశ్వతంగా గుర్తుండి పోతాయని గుర్తించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సుదీర్ఘకాలం పనిచేసిన అంకుబాబు పదవీ విరమణ మహోత్సవం చాతకొండ రోడ్డులోని ఓం సాయి ఫంక్షన్ హాల్లో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై అంకుబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ.. ప్రభుత్వ అధికారిగా అంకుబాబు సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల మనసు గెలుచుకున్న అధికారిగా ఆయన సేవా నిరతిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల వల్లనే ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతాయని, అంకుబాబు తన పదవీ కాలంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేశారని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసుకున్న ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.



# ఈ ఆహారాలను రోజూ తీసుకుంటున్నారా..? అయితే క్యాన్సర్ వస్తుంది జాగ్రత్త..

ప్రస్తుత కాలంలో అతి భయంకరమైన వ్యాధుల్లో క్యాన్సర్ ఒకటి. పర్యావరణం, జన్యుమార్పులు ఈ వ్యాధి బారిన పడేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటితో పాటు మనం తీసుకునే ఆహారం కూడా నిశ్శబ్దంగా క్యాన్సర్ బారిన పడేలా చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ఆరు రకాల రోజు వారి ఆహారాలను మన ప్లేట్ నుండి తీసేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్యంపై తీవ్రమైన సానుకూల ప్రభావం ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ కు కారణమయ్యే ఆహారాల గురించి అలాగే వాటికి బదులుగా తీసుకోదగిన ఆరోగ్యకరమైన ఆహారాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ప్రాసెస్ చేసిన మాంసం..

ప్రాసెస్ చేసిన మాంసంలో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని చాలా మంది దీనిని ఎక్కువగా తీసుకుంటూ ఉంటారు. కానీ ప్రాసెస్ చేసిన మాంసం గ్రూప్ 1 క్యాన్సర్ కారకాల కిందికి వస్తుందని దీనిని తీసుకోవడం వల్ల ముఖ్యంగా పెద్దపేగు క్యాన్సర్ వచ్చే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ మాంసంలో ఉండే నైట్రేట్లు, ప్రిజర్వేటివ్స్ పేగు లైనింగ్ కణాలను దెబ్బతీయడంతో పాటు క్యాన్సర్ మార్పులను ప్రోత్సహిస్తాయి. కనుక వీటిని తీసుకోకపోవడమే మంచిదని వీటిని బదులుగా ప్రోటీన్ ఎక్కువగా ఉండే చిక్కుళ్ళు, కాయధాన్యాలు, మొక్క ఆధారిత ప్రోటీన్ ను తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఫ్లేవర్ డ్రింక్స్, అధిక చక్కెరలు ఉండే శీతల పానీయాలు రక్తంలో చక్కెర స్థాయిలతో పాటు దీర్ఘకాలిక మంటను పెంచుతాయి. ఇవి క్యాన్సర్ పురోగతిని కూడా వేగవంతం చేస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల రొమ్ము, ప్యాంక్రియాటిక్, పెద్ద ప్రేగు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కనుక వీటికి బదులుగా కొబ్బరి నీరు, ఇంట్లో తయారు చేసిన చక్కెర లేని జ్యూస్ లు, హెర్బల్ టీ లు తీసుకోవడం మంచిది.



### డీప్ ఫ్రై చేసిన ఆహారాలు..

డీప్ ఫ్రై చేసిన ఆహారాలు ముఖ్యంగా తిరిగి ఉపయోగించిన నూనెలో చేసిన ఆహారాల్లో అక్రిలామైడ్ ఏర్పడుతుంది. ఇది వాపును ప్రేరేపించే, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే సమ్మేళనం. తరచూ డీప్ ఫ్రై చేసిన ఆహారాలను తీసుకోవడం వల్ల క్యాన్సర్ కు అనువైన వాతావరణం ఏర్పడుతుంది. కనుక వీటికి బదులుగా బేకింగ్ చేసిన ఆహారాలను, ఆలివ్ నూనె ఉపయోగించి చేసిన ఆహారాలను, కాల్చిన కూరగాయలను తీసుకునే ప్రయత్నం చేయాలి. గ్రిల్ చేసిన మాంసం హెటెరోసైక్లిక్ అమైన్ లు, పాలీసైక్లిక్ ఆరోమాటిక్ హైడ్రోకార్బన్ లను ఉత్పత్తి చేస్తుంది. ఇది డీఎన్ఏ దెబ్బతినేలా చేసి క్యాన్సర్ బారిన పడేలా చేస్తుంది. కనుక ఆవిరి మీద ఉడికించడం లేదా బేకింగ్ చేయడం చేయాలి. ఒకవేళ గ్రిల్ చేయాల్సి వస్తే మాంసాన్ని ముందుగానే మ్యారినేట్ చేయడం వల్ల హానికారక సమ్మేళనాలు విడుదల అవ్వకుండా ఉంటాయి.

### ఆల్కహాల్..

ఆల్కహాల్ ను ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ఈస్ట్రోజన్ స్థాయిల్లో మార్పులు వస్తాయి. శరీరం డీఎన్ఏ మరమ్మత్తులో కీలక పాత్ర పోషించే ఫోలేట్ వంటి కీలక పోషకాలను గ్రహించే సామర్థ్యం కోల్పోతుంది. కనుక ఆల్కహాల్ ను తీసుకోవడం తగ్గించాలి. దీనికి బదులుగా కూరగాయల జ్యూస్ లను, పండ్ల జ్యూస్ లను తీసుకోవాలి. ప్యాక్ చేసిన చిరుతిండ్లు, ఇన్‌స్టంట్ ఆహారాలు క్యాన్సర్ బారిన పడేలా చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. వీటిలోకృత్రిమ సంకలనాలు, శుద్ధి చేసిన చక్కెరలు, అనారోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి దీర్ఘకాలిక మంటను కలిగిస్తాయని ఇది క్రమంగా క్యాన్సర్ గా మారుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ విధంగా ఈ ఆరు రకాల ఆహారాలు మనల్ని క్యాన్సర్ బారిన పడేలా చేస్తాయని కనుక వీటిని తీసుకోవడం తగ్గించాలని లేదా పూర్తిగా మానేయాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

# ఇంటి కాలుష్యం... ఇంతింత కాదయా!

'గృహమే కదా స్వర్గసీమ' అనుకుంటారు. కానీ ఆ ఇల్లే ఓ కాలుష్యకారకం అని తెలిస్తే... అనారోగ్యానికి కారణం ఆ ఇంటి వాతావరణమే అయితే... ఊహించుకోవడానికే భయమేస్తోంది కదూ! కానీ అదే నిజం. బయటి కాలుష్యం కన్నా ఇంటి కాలుష్యం అనేక జబ్బులకు కారణమవుతోంది. బయటి కన్నా ఇంట్లో 12 రెట్లు ఎక్కువ కాలుష్యం ఉంటున్నట్టు ఓ అధ్యయనంలో తేలింది.



### ఇంట్లో కొవ్వొత్తి వెలిగిస్తున్నారా?

అది మీకు అనుకోకుండా వచ్చే జబ్బులకు కారణం కావొచ్చు. ఇంట్లో సువాసల కోసం రూమ్ ఫ్రెషనర్ వాడుతున్నారా? మీ జలుబు, దగ్గు, తలనొప్పికి అదే మూలం కావొచ్చు. ఇంట్లో ఫ్లోరింగ్‌ని రోజూ లిక్విడ్‌తో తుడుస్తున్నారా? మీ పిల్లలకు ఆస్తమాను తెచ్చిపెట్టేది ఆ లిక్విడే కావొచ్చు. సాధారణంగా కాలుష్యం అనగానే బయటే ఉంటుందని అనుకుంటాం. దాన్ని తప్పించుకుని ఇంటికి చేరితే ఇండోర్ పొల్యూషన్ కాటేసేందుకు సిద్ధంగా ఉంటోంది. చాలామంది తరచుగా అనారోగ్యానికి గురి కావడానికి ఇంట్లోని కాలుష్యమే కారణమని అంటున్నారు పర్యావరణ నిపుణులు. ఇంట్లో వాడే లిక్విడ్‌లు, కొవ్వొత్తులు, రూమ్ ఫ్రెషనర్ల లాంటివి అనేకం కాలుష్య రూపంలో జబ్బులకు కారణమవుతున్నాయి.

### ఎందుకలా?

ఇంటి ఫ్లోరింగ్ రోజుకోసారైనా లిక్విడ్ వేసి శుభ్రం చేస్తారు. ఈమధ్యకాలంలో పాత్రలు శుభ్రం చేసేందుకు లీటర్ల కొద్దీ డిష్‌వాష్ లిక్విడ్ వాడేస్తున్నారు. వాష్‌రూమ్ కడగడానికి మరో లిక్విడ్, కమోడ్‌కు ఇంకోటి... వీటికి తోడు గదిలో సువాసనల కోసం రూమ్ ఫ్రెషనర్, రాత్రయితే దోమల నుంచి కాపాడుకోవడం రీపెల్లెంట్ ఆన్ చేయాల్సిందే. బాత్రూమ్‌లో నిమ్మ సువాసనలు వెదజల్లే ఎయిర్ ఫ్రెషనర్‌ను వేలాడదీస్తారు. ఈ దృశ్యాలన్నీ ఏ ఇంట్లో చూసినా కనిపించేవే. అయితే వాటివల్ల ఇల్లంతా రసాయనాలమయం అయిపోతోందని ఎప్పుడైనా ఆలోచించారా? వాటితోనే అనారోగ్యాన్ని 'కొని' తెచ్చుకుంటున్నారని నిపుణులు అంటున్నారు. ఇంట్లో కాలుష్యానికి రోజూ ఉపయోగించే ఈ రకరకాల లిక్విడ్‌లే కారణమవుతున్నాయని అధ్యయనాల్లో తేలింది. రసాయనాలు ఇంటిని మెరిసేలా చేస్తాయి కావచ్చు కానీ, వాటిలో కనిపించని విషపదార్థాలు దాగి ఉంటాయి. తరచుగా పిల్లలు అనారోగ్యానికి గురికావడానికి, జలుబు, దగ్గు వంటివి విడవకుండా వేధించడానికి రసాయనాలే కారణం.

### ఎయిర్ ఫ్రెషనర్స్

ఇంట్లో అడుగుపెట్టగానే ఆహ్లాదానిచ్చే సువాసనలు రావాలి. ఆ సువాసనలతో ఇల్లంతా ఫ్రెష్‌గా ఉన్న అనుభూతి కలగాలి. ఇందుకోసం ఎడాపెడా ఎయిర్‌ఫ్రెషనర్లను ఆశ్రయిస్తుంటారు చాలామంది. నిజానికి ఎయిర్‌ఫ్రెషనర్లతో వచ్చే పరిమళాల్ని పక్కన పెడితే, వాటివల్ల విడుదలయ్యే ప్రమాదకరమైన గ్యాస్ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. వీటి ప్రభావం పాసివ్ స్మోకింగ్‌తో సమానం. రూమ్ ఫ్రెషనర్లలో ఇథైలెన్ బేస్డ్ గ్లైకాల్ ఎక్కువ మొత్తంలో ఉంటున్నట్టు ఇటీవల ఒక అధ్యయనంలో తేలింది. ఇది నరాల సమస్యలు, నీరసం, వాంతులు, ఎనీమియా వంటి వాటికి కారణమవుతుంది. చిన్నపిల్లలు సహా మహిళలు, వృద్ధులపై వీటి ప్రభావం ఎక్కువ. శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపడమే కాకుండా, పునరుత్పత్తి వ్యవస్థపై దుష్ప్రభావాలను కలగజేస్తాయి.

### 'క్లీనింగ్' ఉత్పత్తులు

ఇంటి ఫ్లోరింగ్‌ను శుభ్రం చేసేందుకు ఒక లిక్విడ్. కిచెన్ టాప్‌ను శుభ్రం చేసేందుకు మరో లిక్విడ్. వాష్‌రూమ్‌ను కడిగేందుకు ఇంకో లిక్విడ్. ఇలా రకరకాల లిక్విడ్‌లతో ఇంటిని శుభ్రంగా ఉంచుకుంటున్నామని అనుకుంటాం. కానీ మనకు తెలియకుండానే ఇంట్లోకి రకరకాల ప్రమాదకరమైన రసాయనాలను కొని తెచ్చుకుంటున్నాం. క్లీనింగ్ ప్రొడక్ట్స్‌లో ఆల్కహాల్, అమ్మోనియా, క్లోరిన్, పెట్రోలియం ఆధారిత ద్రావకాలు, రసాయనాలు ఉంటాయి. వీటిని పీల్చినా, తాకినా ప్రమాదమే. కళ్ల మంటలు, గొంతునొప్పి, తలనొప్పికి కారణమవుతాయి. ఇంటి క్లీనింగ్ ఉత్పత్తులు ప్రమాదకరమైన అస్థిర సేంద్రియ సమ్మేళనాలను విడుదల చేస్తాయి. ఇవి అలర్జీ, ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో పాటు ఇతర అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. కాబట్టి వీటిని అతిగా వాడటం శ్రేయస్కరం కాదు.

### ఆరోగ్యంపై రంగు పడుద్ది...

అప్పుడే రంగులు వేసిన ఇంట్లోకి అడుగుపెట్టి చూడండి. ఘాటైన వాసన ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. కళ్లు, ముక్కు ఇరిటేషన్‌కు గురవుతాయి. దానికి కారణం గాలిలో శక్తిమంతమైన న్యూరోటాక్సిన్ ఉండటమే. ఈ న్యూరోటాక్సిన్ విడుదలకు కారణం రంగుల్లో అస్థిర సేంద్రియ సమ్మేళనాలను (వీఓసీ) ఉపయోగించడం. ఇవి రంగులు వేసిన తరువాత కొన్ని వారాల పాటు ఆఫ్ గ్యాస్‌ను సృష్టిస్తాయి. దీనివల్ల తలనొప్పి, తలతిరగడం, వికారం, అలసట, స్కిన్ అలర్జీ వంటి సమస్యలు తలెత్తుతాయి.

### కొవ్వొత్తులు వెలిగిస్తే...

అతిథులొస్తున్నారంటే ఇల్లు ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దుతారు. పరిమళాలు వెదజల్లేందుకు క్యాండిల్స్ వెలిగిస్తారు. ఇంట్లో పార్టీ ఉంటే కనుక పదుల సంఖ్యలో కొవ్వొత్తులతో ఇంటిని అలంకరిస్తారు. నిజమే! ఒక్క క్యాండిల్ ఇంటి లుక్‌నే మార్చేస్తుంది. ఇది ఎవ్వరూ కాదనరు. కానీ అవే క్యాండిల్స్ ఆరోగ్యానికి హానిచేసే గ్యాస్‌లతో గదిని కాలుష్యం చేస్తాయి. క్యాండిల్స్‌ను మండించడం వల్ల అతి సూక్ష్మమైన కార్బన్ కణాలు గాలిలోకి విడుదలవుతాయి. వాటిని పీల్చినప్పుడు శ్వాస సంబంధ సమస్యలు మొదలవుతాయి. ఇదిలా ఉంటే సాధారణ కొవ్వొత్తులతో పోలిస్తే సెంటెడ్ క్యాండిల్స్ ఇంకా ప్రమాదకరం. లావెండర్, జాస్మిన్, శాండల్‌వుడ్ వంటి సువాసనలు విశ్రాంతితో పాటు ఉత్తేజానిస్తాయి.అయితే ఎక్కువ సుగంధాలను వెదజల్లే క్యాండిల్స్ ఇంట్లోని గాలి నాణ్యతపై నెగిటివ్ ప్రభావాన్ని చూపిస్తాయి. వాక్స్ నుంచి విక్ వరకు సెంటెడ్ క్యాండిల్ ఏదైనా గాలిలోకి హానికరమైన రసాయనాలను విడుదల చేస్తాయి. కాబట్టి సెంటెడ్ క్యాండిల్స్‌ను వెలిగించే ముందు ఒక్కసారి ఆలోచించాలి. వీటితో పాటు పారాఫిన్ వాక్స్ క్యాండిల్స్ సురక్షితమేనా? అంటే కాదనే చెప్పాలి. 'ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ట్రాఫికల్ డిసీజ్ అండ్ హెల్త్' 2017లో నిర్వహించిన అధ్యయనం ప్రకారం పారాఫిన్ క్యాండిల్స్ వెలువరించే హానికారక పదార్థాలు మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. చాలావరకు క్యాండిల్స్ పెట్రోలియం ఉప ఉత్పత్తి అయిన పారాఫిన్‌తో తయారవుతాయి. ఈ క్యాండిల్స్‌ను మండించడం వల్ల అల్కేన్స్, ఎసిటోన్, బెంజిన్, టాలిన్ అనే కార్సినోజన్లు విడుదలవుతాయి. వీటిని పీల్చినప్పుడు ఊపిరితిత్తుల్లోకి చొచ్చుకుపోయి రక్తప్రవాహంలోకి శోషించబడతాయి. ఫలితంగా అలర్జీలు, ఆస్తమా, గుండెజబ్బులు, స్ట్రోక్, క్యాన్సర్, శ్వాసకోశ సమస్యలు వంటివి వస్తాయి.

### ఎయిర్ ప్యూరిఫయర్స్ మంచివేనా?

ఇంట్లో గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు 'ఎయిర్ ప్యూరిఫయర్స్' ఉన్నాయి. అలర్జెన్‌లు, డస్ట్, ఇతర కాలుష్య కారకాలను తొలగించి ఇంట్లో గాలి నాణ్యతను పెంచుతాయు. అలర్జీ, ఆస్తమా, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు ఇంట్లో ఎయిర్ ప్యూరిఫయర్లను ఉపయోగిస్తున్నారు. డస్ట్, పోలెన్, పెట్స్ వల్ల వచ్చే డాండర్, స్మోక్, డస్ట్‌మైట్స్, బ్యాక్టీరియా, వైరస్, రసాయనాలు, ఇతర దుర్వాసనలను ఎయిర్ ప్యూరిఫయర్ సమర్థవంతంగా తొలగిస్తుంది.

### మేలు చేసే మొక్కలు

ఇంట్లో పెంచుకునే మొక్కలు మనసుకు హాయినివ్వడంతోపాటు గాలిలో ఉన్న హానికారకాలను తొలగించేందుకు ఉపయోగపడతాయి. ఈమధ్యకాలంలో ఇంట్లో మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. 'నాసా' క్లీన్ ఎయిర్ స్టడీ పేరుతో నిర్వహించిన ఒక సర్వేలో... ఇంట్లో పెంచుకునే మొక్కలు ఎంతవరకు గాలిని శుభ్రం చేస్తాయో తెలుసుకునే ప్రయత్నం చేసింది. ఇందులో కొన్ని మొక్కలు కొన్ని కాలుష్య కారకాలను సమర్థవంతంగా తొలగిస్తున్నట్టు తేలింది. ఇటీవల పంజాబ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సైతం ఒక అధ్యయనం నిర్వహించింది. ఇందులో భాగంగా గదుల్లో సింగోనియం, మనీ ప్లాంట్, అరేకియా పామ్ వంటి మొక్కలను పరిశీలించారు. ఈ మొక్కలు గదుల్లో తేమ శాతాన్ని పెంచాయి. కార్బన్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్ స్థాయిలను సురక్షితమైన స్థాయిలో ఉండేలా చూశాయి. కావున సాధ్యమైనంత వరకు ఇంట్లో రసాయనాలను తగ్గించి, ఆక్సిజన్‌ను అందించే మొక్కలను పెంచితే ఇంటి కాలుష్యం నుంచి బయటపడొచ్చు.

## రాత్రి పూట వెన్నను తింటే నిద్ర బాగా పడుతుందా.. వైద్యులు ఏమంటున్నారు..?



దీప్‌వతీ । నేటి తరుణంలో సమయానికి నిద్ర పోవడం కూడా కష్టతరంగా మారిందని చెప్పవచ్చు. నిద్ర కూడా శరీరానికి చాలా అవసరం. కానీ చాలా మంది నిద్రపోవడంపై అంతలా శ్రద్ధ చూపించరు. నిద్రను విస్మరిస్తూ ఉంటారు. ఫోన్ లను ఎక్కువగా చూడడం, గంటల తరబడి టీవీలు చూడడం, రాత్రి సమయంలో ఆలస్యంగా నిద్రపోవడం వల్ల విశ్రాంతి తీసుకోవడం కష్టతరంగా మారుతుంది. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో నిద్ర గురించి ఒక కొత్త ట్రెండ్ నడుస్తుందని చెప్పవచ్చు. పడుకునే ముందు వెన్న తినడం వల్ల బాగా నిద్ర వస్తుందని ట్రెండ్ నడుస్తోంది. అయితే రాత్రి సమయంలో వెన్న తినడం వల్ల నిజంగా నిద్ర వస్తుందా.. ఇందులో వాస్తవమెంత.. వైద్యులు దీని గురించి ఏం చెబుతున్నారో.. ఇప్పుడు తెలుసుకుందాం.

### వైద్యులు ఏమంటున్నారు..?

పడుకునే ముందు వెన్న తినడం వల్ల నిద్ర బాగా పడుతుందని, ఎక్కువ సమయం నిద్ర పోతారని చెప్పడంలో ఎటువంటి ఆధారాలు లేవని వైద్యులు చెబుతున్నారు. వెన్నలో ఎక్కువగా సంతృప్త కొవ్వులు, తక్కువ మొత్తంలో నిద్రకు ఉపయోగపడే ప్రోటీన్, ట్రిప్టోఫాన్, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. వెన్నను నిద్రకు సహాయకంగా ఉపయోగించడం సోషల్ మీడియాలో ఒక ట్రెండ్ మాత్రమే అని వైద్యులు తెలియజేస్తున్నారు. మంచి నిద్రకు క్రమబద్ధమైన అలవాట్లు చాలా అవసరమని కూడా వారు చెబుతున్నారు. అలాగే రాత్రి సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడం వల్ల చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి లక్షణాల కారణంగా నిద్రకు భంగం కలుగుతుంది. ఇలా చక్కెర స్థాయిలు తగ్గకుండా ఉండడానికి చాలా మంది వెన్న వంటి కొవ్వు పదార్థాలను తీసుకోవడం మంచిదని భావిస్తూ ఉంటారు. కానీ వెన్న లాంటి కొవ్వు పదార్థాలను తీసుకోవడం వల్ల క్యాలరీలు పెరగడం తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదని రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గకుండా ఉండాలంటే ప్రోటీన్, ఫైబర్, సంక్లిష్ట కార్బొహైడ్రేట్లు కలిసి ఉండే ఆహారాలను తీసుకోవాలని వైద్యులు తెలియజేస్తున్నారు.

### వీటిని తినకూడదు..

వెన్న వంటి కొవ్వు పదార్థాలు, చక్కెర వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల నిద్రకు మరింత భంగం కలిగే అవకాశం ఉందని అలాగే యాసిడ్ రిఫ్లెక్స్, అజీర్ణం, అధిక కొలెస్ట్రాల్, గుండె జబ్బులు వంటి ప్రమాదం ఉన్న వారు రాత్రి పూట కొవ్వు పదార్థాలను తీసుకోవడం మానేయాలని వైద్యులు సూచిస్తున్నారు. రాత్రి పూట ఆకలి ఎక్కువగా అవుతుంది అనుకునే వారు కేవలం కొవ్వు పదార్థాలను కాకుండా ప్రోటీన్, సంక్లిష్ట కార్బొహైడ్రేట్స్ కలిగిన ఉన్న ఆహారాలను నిద్ర పోవడానికి రెండు గంటల ముందు తీసుకోవాలి. ఇలా తీసుకోవడం వల్ల రాత్రంతా రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇక నిద్ర మెరుగుపడాలంటే ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. నిద్రకు ముందు స్క్రీన్ వినియోగాన్ని తగ్గించాలి. సాయంత్రం తరువాత కెఫిన్ వంటి ఆహారాలను తీసుకోవడం తగ్గించాలని వైద్యులు సలహా ఇస్తున్నారు.

## మహిళలకు గుడ్ న్యూస్...

ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా అనారోగ్యం బారిన పడుతూనే ఉంటారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలు అయితే ఇంటికి సమీపంలోని వైద్యుడికి చూపించుకుంటాం. ఆ వెంటనే ఆరోగ్యం కుదుటపడుతుంది. కానీ ప్రస్తుతం దేశంలో అత్యధిక శాతం మంది వివిధ ప్రమాదకర క్యాన్సర్ల బారిన పడుతున్నారు. చిన్నాపెద్ద తేడా లేకుండా చాలా మందిని వేధిస్తోంది క్యాన్సర్. మరీ ముఖ్యంగా మహిళలు గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యతో చాలా మంది మహిళలు మృత్యుఒడికి చేరుతున్నారు.అలాంటి వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు దేశంలోని మహిళలందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలని నిర్ణయించింది. 14 ఏళ్ల వయస్సు కలిగిన బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నారు. అది కూడా ఉచితంగా.. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకాలు వేయనున్నారు. ఈ రోజు నుంచి అంటే.. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా బాలికలందరికి ఈ వ్యాక్సిన్ ఇవ్వనున్నారు.

## కల్లు గీత కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియా మంజూరు

- బీసీ కులాల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్



కరీంనగర్/చిగురుమామిడి /మార్చి 02(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం వెనుక బడిన కులాల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ప్రాధాన్యతనిస్తూ వారి ఆర్థికాభివృద్ధి కోసం పాటు పడుతోందని మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలో కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ గీకురు రవీందర్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రములో గతములో తాటి చెట్టుపై నుండి ప్రమాదవాశత్తు కింద పడి అంగవైకల్యం ఏర్పడగా, కల్లు గీత కార్మికుడు బూరుగు సంజీవ్ గౌడ్ కు ఎక్సయిజ్ శాఖ నుండి 5లక్షల రూపాయలు ఎక్సగ్రేషియా అందాయన్నారు. మత్సకార్మిలకు, గీత కార్మికులు వృత్తిలో ప్రమాదవాశత్తు శాశ్వత అంగ వైకల్యం పొందిన, మరణించిన నష్ట పరిహారాన్ని 5 లక్షలకు పెంచి బాధిత కుంటుంబాలను ఆదుకుంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుక బడికి కులాల ఆర్థికాభివృద్ధికి చేయూత నిస్తుందని, గీత కార్మికులకు 40 వేలు సేఫ్టీ మోకులు అందజేశారని, ఎక్సగ్రెషియా బకాయిలు 3 కోట్ల 2 లక్షలు విడుదల చేశారన్నారు. త్వరలోనే నేత, గీత కార్మికులకు పెన్షన్లు కూడా మంజూరు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్, కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు, గీత కార్మిక సంఘ నాయకులు బండారుపెల్లి రాజు గౌడ్, కక్కెర్ల సంపత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, పోటు మల్లారెడ్డి, దూలమిట్ట నర్సింహా రెడ్డి, ముద్రవేణి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాదరావు ఆశయ సాధన దిశగా తమందరం కష్టపడి పని చేయాలి

- **టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు**
- **ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుక**

రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 02 అక్షరం న్యూస్:

స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు ఆశయ సాధన దిశగా తమందరం కష్టపడి పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు అన్నారు. సోమవారం రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామంలో స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 89 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు. అనంతరం రామయ్య పల్లె యూత్ అధ్యక్షులు దేవునూరి రాజేష్ మరియు కన్నురి కరుణాకర్ ఆధ్వర్యంలో అరటి పండ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ





చేశారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ, శ్రీపాదరావు మంథని ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని, వారి జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని కొనియాడారు. వారి ఆశయ సాధన దిశగా తాము కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ , రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న , గ్రామ శాఖ అధ్యక్షులు బావు రాయ మల్లు , అన్ని గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపిక.... సత్కారం



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ మార్చి 2(అక్షరం న్యూస్ )

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం లోని తిరుమల గండి (గామపంచాయతీకి చెందిన తాటి కృష్ణ వేణి జాతీయ స్థాయి (కికెట్ (కీడకుఎంపికై (గామానికి మండలానికి గర్వకారంణంగాన నిలిచారు ఈసందర్భంగా తిరుమల గండి (గామ పంచాయతీ కార్యాలయం లో ఆమె ను ఘనంగా సన్మానించారు ఆర్ధిక (పోత్సాహకంగా7.000 ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో ఎంపిడివో వైష్ణవి సర్పంచ్ కృష్ణా రావు మండల (పజా పరిషత్ పాఠశాల (పధానో ఉపాధ్యాయులు కల్తీ ఆనంద్ రావు పూనుగోండ్ల (పధానో ఉపాధ్యాయుడు చుంచ మహేందర్ ఈజియస్ ఎపిఓ హరికృష్ణ సెహగల్ కమ్యూనీటి మొబైల్ కవిత పంచాయతీ కార్యదర్శి గోపి చంద్ సిబ్బంది (పజలు తదితరులు పాల్గొన్నారు



# చికెన్ వ్యర్థాలతో జాగ్రత్త...లేదంటే కఠిన చర్యలు!

- **కుక్కల దాడులకు అడ్డుకట్ట వేసేలా ఆకెనపల్లి గ్రామ పంచాయతీ నిర్ణయం**
- **వ్యర్థాలను భూమిలో పాతిపెట్టాలని సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ ఆదేశం**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 2 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

అంతర్గాశీ మండల పరిధిలోని ఆకెనపల్లి గ్రామంలో చికెన్ సెంటర్ల నిర్వాహకుల అజాగ్రత్త వల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో గ్రామ పంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ ఆధ్వర్యంలో చికెన్ సెంటర్ల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

### కుక్కల స్వైరవిహారానికి కారణం ఇదే..

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... చికెన్ సెంటర్ల నుండి వెలువడే వ్యర్థాలను రోడ్లపైన, బహిరంగ ప్రదేశాలలో పడవేయడం వల్ల వీధి కుక్కలు వాటికి అలవాటు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మాంసం వ్యర్థాలను తిని మందలుగా తయారవుతున్న కుక్కలు, అదే వేగంతో మనుషులపై దాడులకు తెగబడుతున్నాయని, దీనివల్ల గ్రామ ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు భయాందోళనలకు గురవుతున్నారని పేర్కొన్నారు.




### నిర్వాహకులకు కఠిన నిబంధనలు:

గ్రామ కార్యదర్శి కోడిపుంజుల రమేష్ తో కలిసి సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ లు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

చికెన్ వ్యర్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ బయట పడవేయరాదనీ,ప్రతి నిర్వాహకుడు కనీసం 1 లేదా 2 మీటర్ల లోతు గుంత తవ్వి, వ్యర్థాలను అందులో వేసి మట్టితో పూడ్చివేయాలనీ,పరిసరాల పరిశుభ్రత పాటించని పక్షంలో పంచాయతీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ స్రవంతి సుధాకర్, కార్యదర్శి కోడిపుంజుల రమేష్‌తో పాటు చికెన్ సెంటర్ వ్యాపారస్తులు బొద్దుల రమేష్,దూస లక్ష్మణ్, ఉత్తమ్ పోచయ్య, మదరవేణి గట్టయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ప్రైవేట్ డ్రైవర్ మృతి...కుటుంబానికి రూ.75,700 ఆర్థిక సహాయం అందజేత



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 02 అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థ ఆర్జీ--3 ఎస్ అండ్ పిసి విభాగంలో గత 20 సంవత్సరాలుగా ప్రైవేటు డ్రైవర్‌గా విధులు నిర్వహించిన పన్నూరు గ్రామానికి చెందిన నల్ల సంతోష్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతి పట్ల సెక్యూరిటీ అధికారులు, ఎస్ అండ్ పిసి సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ లు, సహచర ఉద్యోగులు, సంతాపం వ్యక్తం చేశారు. మరణించిన సంతోష్ కుమార్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేందుకు ఆర్జీ--3 సెక్యూరిటీ సిబ్బంది, సూపర్వైజర్లు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది కలిసి విరాళాలు సేకరించారు. మొత్తం రూ.75,700/- లను ఆర్జీ--3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరుద్దీన్ ఆధ్వర్యంలో తోటి సిబ్బందితో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సహచరుడి కుటుంబానికి అండగా నిలిచిన సిబ్బందిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ సిబ్బంది, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బంది, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు.. అజాత శత్రువు శ్రీపాదరావు

- **రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీపాదరావు అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా,



ఎల్‌ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా వివిధ పదవుల్లో సేవలందించారని పేర్కొన్నారు. 1983 సంవత్సరం నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. 1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేసినట్లు గుర్తుచేశారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన మహనీయుడిగా, రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా ఆయన పేరు నిలిచిపోయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సీసీహరీష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పరికిపండ్ల నరహరి జన్మదినోత్సవ సందర్భంగా స్వీట్లు పంపిణీ




జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు పరికిపండ్ల నరహరి జన్మదిన పురస్కించుకొని స్థానిక గోదావరిఖని గాంధీ నగర్ లో కొంకటి లక్ష్మణ్ నివాసం లో ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కేక్ కట్ చేశారు. స్థానిక గాంధీనగర్ 36 డివిజన్లో సెలబ్రేషన్ చేయడం జరిగింది ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేందర్ కుమార్ నెరవట్ల రాయమల్లు మైస మొగిలి పల్లె చిన్న రాజయ్య కొలుగూరి వెంకటేష్ రామంచ కొంకటి పులిబాబు కొంకటి వెంకటేష్ కొంకటి సిద్దు పాల్గొన్నారు



## లక్ష్మీపూర్ పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్,

# విద్యార్థులకు బ్యాగులు--నోటుపుస్తకాల పంపిణీ

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి సూచనలతో సోమవారం లక్ష్మీపూర్‌లోని మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.రామగుండం ఎరువుల కర్మాగారం సామాజిక బాధ్యత నిధుల సహకారంతో పాఠశాలకు ఒక హెచ్‌పి కంప్యూటర్, ఒక హెచ్‌పి ముద్రణ యంత్రం అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు 70 స్కూల్ బ్యాగులు, 210 నోటుపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎరువుల కర్మాగారం ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సంజీవ్ గులాటి, యూనిట్ అధిపతి ఎస్.కే. జిందాల్, ఉప ప్రధాన మహాప్రబంధకుడు (మానవ వనరులు) సోమనాథ్, ఆర్థిక కార్యదర్శి ఫయాద్, వినయ్ పాత్ర, సీనియర్ మేనేజర్ (మానవ వనరులు) వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనానికి వంటగది సదుపాయం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రత్యేక వంటగది నిర్మాణంతో పాటు రెండు గదుల పాఠశాల భవనం నిర్మించాల్సిన అవసరం ఉందని ఎరువుల కర్మాగారం అధికారులను కోరారు.





**అధికారులు సానుకూలంగా స్పందించారు.**

కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి శంకర్ భాగ్యలక్ష్మి, స్థానిక సీనియర్ నాయకులు మాధవరావు, మెండెపోషం, పిట్టల రమేష్, మహమ్మద్ గౌస్, ఎరుకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. సూర్యనారాయణ, ఉపాధ్యాయులు వై. శ్రీదేవి, లలితా బానోత్, కీర్తి కుమార్, రవి ప్రసాద్, అనిత పాల్గొన్నారు.



## సిద్ధిక్ నగర్ సంతను ఒకే రోజుకు పరిమితం చేయాలని వినతి

- శుక్ర--ఆదివారాల సంతను ఒకే రోజు కు పరిమితం చేయాలి.
- సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి ఆంజనేయులు సాగర్



శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి మార్చి 2: అంజయ్య నగర్ డివిజన్ పరిధిలోని సిద్ధిక్ నగర్ కాలనీలో ప్రతి శుక్రవారం, ఆదివారం రెండు రోజులు సంత నిర్వహించడం వల్ల తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోంది. ఈ ప్రాంతం ఐటీ కారిడార్‌కు సమీపంలో ఉండటం వల్ల నిత్యం భారీ వాహన రాకపోకలు జరుగుతుంటాయి. ఇటువంటి రద్దీ ప్రాంతంలో వరుసగా రెండు రోజులు సంత నిర్వహించడం కారణంగా ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, ఫైర్ సర్వీస్ వంటి వాహనాలు కూడా సకాలంలో వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతున్నది. దీనివల్ల ప్రజల ప్రాణ భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని, సంతను వారంలో ఒక రోజు మాత్రమే నిర్వహించేలా తక్షణ చర్యలు తీసుకుని ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ని కలిసి అంజయ్య నగర్ డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిక్ నగర్ జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, సంతోష్ రాము, శ్రీను, దిలీప్, గురు , రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఈరోజు అంతర్గాం తాసిల్దార్ తూమ్ రవీందర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన 29వ డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఇటీవల రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 29వ డివిజన్ నుంచి విజయం సాధించిన కార్పొరేటర్ నిమ్మరాజుల రజని రవి మొదటిసారి రామగుండం ఎమ్మార్వో టి రవీందర్ ను కలిశారు. భవిష్యత్తులో లింగాపూర్ గ్రామానికి సంబంధించిన భూమి సమస్యలు మరియు ఇతరత్రమీ సమస్యల పరిష్కారం కోసం సహకరించాలని విజ్ఞప్తి చేస్తామని నిమ్మరాజుల రజిని రవి అన్నారు.

వారి వెంట పల్లికొండ తిరుపతి పిట్టల రాములు గుర్రం రాజలింగు అరకూటి నంబయ్య తదితరులు ఉన్నారు

## కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల మెరుగైన మధ్యాహ్నం భోజనం అందించాలి

- ..... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి మార్చి- 02 అక్షరం న్యూస్;

కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల విద్యార్థులకు మెరుగ్గా మధ్యాహ్నం భోజనం అందించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్న భోజనం అందించడంలో మంచి పని తీరు కనపరిచి రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన కాచాపూర్ పాఠశాల సిబ్బందినిఅభినందించారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,**

మధ్యాహ్న భోజనం లో భాగంగా ఉత్తమ నిర్వహణ లో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో మధ్యాహ్న భోజనం ఉత్తమంగా నిర్వహిస్తున్న మూడు పాఠశాలలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు లభించగా , అందులో మన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కాచాపూర్ ఉందని, ఇది మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు అత్యుత్తమంగా ఎండిఎం నిర్వహణ జరగాలని కోరుతూ పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పీఎం షేక్, జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

## రామగుండం నగరపాలక సంస్థలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చి 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అభివృద్ధి ప్రదాత, అజాత శత్రువు మాజీ సభాపతి శ్రీ పాదరావు అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సోమవారం శ్రీపాద రావు జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి ఆయన చేసిన సేవలను ,పని తీరును తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, నాటి ముఖ్యమంత్రి ఎన్. టి.రామారావు కొనియాడారని అన్నారు. సర్పంచ్ స్థాయి నుండి సభా పతి స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు మన జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఎల్లంపల్లి ప్రాజెక్టు కు శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టు గా నామకరణం చేయడం జరిగిందని అన్నారు. శ్రీ పాద రావు వారసుడిగా రాజకీయాల్లో అడుగిడిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కూడా రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తూ , పరిశ్రమల స్థాపనకు లక్షల కోట్ల రూపాయలు విదేశీ పెట్టుబడులు తెస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారని అన్నారు. వారిని ఆదర్శశీగా తీసుకొని రామగుండంలో తమ పాలన కొనసాగుతుశీదని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, నగరపాలక సంస్థ ఎస్ ఇ గురువీర, ఇ ఇ రామన్, డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుటగల శ్రీ పాద రావు విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు

## వికారాబాద్‌లో రాహుల్ గాంధీతో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ భేటీ




జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అగ్రనేత రాహుల్ గాంధీ నేడు వికారాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర నూతన జిల్లా అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిక్షణ తరగతుల కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం రెండు రాష్ట్రాల ఉమ్మడి పీఏసీ సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ, పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సభ్యులకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ తన సతీమణి మనాలి ఠాకూర్‌తో కలిసి రాహుల్ గాంధీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సమావేశంలో కేసీ వేణుగోపాల్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏపీ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమం విజయవంతంగా కొనసాగగా, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

## జాతీయ స్థాయి కరాటేలో హేమలతకు కాంస్య పతకం

**జ్యోతినగర్ విద్యార్థిని ప్రతిభకు ప్రశంసల వెల్లువ**



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మార్చి 2: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జ్యోతినగర్‌కు చెందిన ఎన్‌టిపిసి విద్యార్థిని హేమలత మాజీ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని సాధించింది. ఇటీవల 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి కరాటే పోటీలు పోటీలు హైదరాబాద్ లో నిర్వహించగా, అండర్-14 విభాగంలో ఆమె ఈ విజయాన్ని అందుకుంది.కరాటేలో బ్లాక్ బెల్ట్ మూడో డాన్ కేటగిరికి చెందిన హేమలత, ఎన్టిపిసి సెయింట్ క్లియర్ పాఠశాల విద్యార్థినిగా చదువుతోంది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిర్వహించిన అనేక కరాటే పోటీల్లో పాల్గొని ఇప్పటికే పలు పతకాలు సాధించి తన ప్రతిభను నిరూపించుకుంది.జాతీయ స్థాయిలో కాంస్య పతకం సాధించిన సందర్భంగా హేమలతను, ఆమె తండ్రి సుకదేవో మాజిని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి, దేవస్థాన కమిటీ చైర్మన్ గట్ల రమేష్ తగరపు శంకర్ రాజ్ కుమార్ ఇతర ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు హేమలతకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.హేమలత సాధించిన ఈ విజయం జ్యోతినగర్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

## రెయిన్బో పాఠశాలలో ముందస్తు హోలీ వేడుకలు



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 02 అక్షరం న్యూస్:

రామగిరి మండలం కల్వచర్ల లోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎంతో ఘనంగా ముందస్తుగా హోలీ వేడుకలను నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ వెల్లి షోజు శ్రీధర్ మాట్లాడుతూ హిందువులు ఆనందంగా జరుపుకునే పండుగలలో హోలీ పండుగ ఒకటని ఇది ప్రతి సంవత్సరం మార్చి నెలలో వస్తుందని చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసి ఒకచోట చేరి ఆనందంగా జరుపుకునే సంతోషకరమైన పండుగని తెలిపారు మన జీవితం అందమైన రంగుల కలయిక అని ప్రతి ఒక్కరూ ఆనందంగా జీవితాన్ని గడపాలని తెలిపారు అలాగే ప్రకృతి సిద్ధమైన రంగులను వాడాలని లేనిచో వివిధ రకాలైన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని పిల్లలకు వివరించారు పిల్లలందరూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుని ఆనందంగా గంతులు వేస్తూ హోలీ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివి

- **ఆర్.జీ-3 జీ.ఎం**



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చ్ 02 అక్షరం న్యూస్:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు సేవలు మరువలేనివని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.సోమవారం జిఎం కార్యాలయం నందు నిర్వహించిన స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు మంథని నియోజవర్గ శాసన సభ్యులుగా ఆ ప్రాంత అభివృద్ధి తో పాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేశారని అన్నారు.అంతే కాకుండా వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభ స్పీకర్ గా పని చేసినప్పుడు స్వపక్షం, విపక్షం అనే తేడా లేకుండా అన్ని పార్టీలకు అవకాశం కల్పించి అందరి మన్ననలు పొందారని అన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసం వారు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని మంచి బాటలో నడవాలన్నారు. కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం నాయకులు యం. రామచంద్ర రెడ్డి, బెల్లం శ్రీనివాస్, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, విభాగాధిపతులు బి.టి.మురళీ కృష్ణ, రాజారెడ్డి, జనార్ధనరెడ్డి, రాజేంద్ర కుమార్, బి.వి.సత్య నారాయణ, షబ్బీరుద్దీన్, సునీల్ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రక్షణ చట్టం తేవాలి..

- **పెద్దపల్లి జిల్లా జేఏసీ వైస్ చైర్మెన్ కొండి సతీష్ డిమాండ్**




పెద్దపల్లి టౌన్, మార్చి 2 అక్షరం న్యూస్;

బీసీలకు రక్షణ చట్టం తేవాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. తెలంగాణాలో రోజు రోజుకు బీసీలపై సామాజిక దాడులు, బహిష్కరణలు, వేధింపులు, హత్యలు, అఘాయిత్యాలు ఎక్కువ అయ్యాయని కొండి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకుగాను బీసీ రక్షణ చట్టం రూపొందించి, రాష్టంలో అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల నల్గొండ జిల్లాలో చోటుచేసుకున్న అనాగరిక చర్య, ఎలక్షన్లలో కిడ్నాప్ లు, బెదిరింపులు, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో చైర్మెన్ బీసీ అభ్యర్థి కిడ్నాప్, జనరల్ స్థానాల్లో పోటి చేసిన బీసీ అభ్యర్థులకు బెదిరింపులు, మొన్న కుమ్మర మల్లన్న జాతరలో పసికందు హత్య తదితర ఘటనలను చూస్తే బీసీలకు రక్షణ లేకుండా పోయిందానిపిస్తుంది. అందుకే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలాగా, బీసీ రక్షణ చట్టం అమలు చేసేలా ఉద్యమాలు రూపొందిస్తామని తెలిపారు. పక్క రాష్టం ఆంధ్రప్రదేశలో బీసీ రక్షణ చట్టం అమల్లోకి రానుందని, తెలంగాణలో కూడా బీసీ రక్షణ చట్టం చేసి, బీసీలకు అండగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఓ పత్రిక ప్రకటనలో కోరారు.

# మట్టి పాత్రలు -ఆరోగ్యానికి మేలు, పర్యావరణానికి రక్షణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

మట్టి పాత్రల వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పి.ఎం. షేక్ పేర్కొన్నారు.తెలంగాణ జాతీయ హరిత దళం డైరెక్టర్ ప్రసన్నకుమార్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో సోమవారం జడ్పీహెచ్ఎస్ ఎన్టిపిసి జ్యోతినగర్ లో జాతీయ హరిత దళం ఆధ్వర్యంలో పర్యావరణ విద్య కార్యక్రమం




నిర్వహించారు. ఈ సందర్భంగా మట్టి కుండల తయారీ, వాటి ఉపయోగాలు, అలాగే మట్టి గణేష్ విగ్రహాల తయారీ ద్వారా పర్యావరణానికి కలిగే మేలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.జిల్లా జాతీయ హరిత దళం సమన్వయకర్త, తెలంగాణ పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసిడర్ గూళ్ల అంజన్ కుమార్ విద్యార్థులకు మట్టి పాత్రల ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. జయరాజు ఆధ్వర్యంలో విద్యార్థులను బృందాలుగా విభజించి మట్టి కుండలు, మట్టి గణేష్ ప్రతిమల తయారీపై వర్క్‌షాప్ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మట్టి పాత్రల తయారీ వెనుక ఉన్న శ్రమను తెలుసుకున్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి.ఎం. షేక్ మాట్లాడుతూ, వేసవి కాలంలో ఫ్రిజ్‌లు, ఎయిర్ కూలర్లు, ఎయిర్ కండిషనర్ల వినియోగం వల్ల గ్రీన్ హౌస్ వాయువులు పెరిగి భూగోళ తాపం అధికమవుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కోసం సంప్రదాయ మట్టి పాత్రలను వినియోగించే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు.కుమ్మరి వృత్తికి చెందిన నాగపురి రాజేంద్ర ప్రసాద్, కోడూరి భాగ్యలక్ష్మి విద్యార్థులకు కుండల తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా చూపించి సాధన చేయించారు. కార్యక్రమంలో రామగుండం మండల విద్యాశాఖాధికారి జింక మల్లేశం, ఉపాధ్యాయులు కేడం శ్రీనివాస్, స్వర్ణలత, అనురాధ, రమేష్, పబ్బ శ్రీధర్ తదితరులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా




జిల్లా జాతీయ హరిత దళం తరపున డాక్టర్ పి.ఎం. షేక్‌కు మట్టి పాత్రను బహూకరించారు.




# రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు శ్రీపాదరావు

- **సీపీ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి ప్రతినిధి మార్చి 2 అక్షరం న్యూస్;

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపీ మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీపాదరావు, అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు.కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా వివిధ పదవుల్లో సేవలందించారని పేర్కొన్నారు.1983 సంవత్సరం నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేసినట్లు గుర్తుచేశారు.సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి, శాసనసభ్యుడిగా, అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన మహనీయుడిగా, రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా ఆయన పేరు నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో



అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్,ఏఓ శ్రీనివాస్,ఏఆర్ ఏసీపీ ప్రతాప్,ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సీసీ హరీష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాల కార్పొరేటర్‌లను సన్మానించిన మాల సంక్షేమ సంఘం

జ్యోతి నగర్ ఎన్టిపిసి మార్చ్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కార్పొరేటర్లుగా గెలిచిన మాల కార్పొరేటర్లను ఆదివారం రామగుండం కార్పొరేషన్ మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు



గోదావరిఖని మార్కండేయ కాలనీలోని లక్ష్మీప్రసన్న ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ లో మాల కార్పొరేటర్లుగా గెలిచిన నెలకంటి రాము, మార్కపురి సూర్య, దొంతు శ్రీనివాస్, మెరుగు భూలక్ష్మి లను మాల సంఘం నాయకులు, టీమ్ సభ్యులు, జనవిజ్ఞాన పరిషత్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. ఎన్ టి పి స, హనుమాన్ నగర్, గంగా నగర్ తోపాటు మాల కుల బంధువులు, ఆత్మీయులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. సన్మానం అనంతరం మాల కార్పొరేటర్లు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ లో మాల సంఘాన్ని బలోపేతం చేసే దిశగా, మాలల ఐక్యతను చాటుదామనీ, అందుకు కార్పొరేటర్లుగా తమ సహకారం ఉంటుందని తెలిపారు. సంఘం పటిష్టత కోసం ఎవ్వరో వస్తారని ఎదురు చూడకుండా మనమే ముందుభాగన నిలిచి సంఘాన్ని బలోపేతం చేద్దామన్నారు. మాల సంఘం సభ్యులు కూడా గెలిచిన తర్వాత సన్మానించడం కాదని, ఎన్నికల్లో నిలబడిన మాల అభ్యర్థులకు అండగా నిలబడి ప్రచారం చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మాల కులస్తులను ఏకం చేస్తూ అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చి పనిచేద్దామని పిలుపునిచ్చారు. అలాగే రామగుండం కార్పొరేషన్ లో మాల సంఘం భవన నిర్మాణానికి కూడా తమవంతు కృషి చేస్తామని మాల.కార్పొరేటర్లు హామీ ఇచ్చారు. మాల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మాలేం మధు అధ్యక్షతన పట్టణ అధ్యక్షులు సోగాల వెంకటి, జనరల్ సెక్రటరీ మద్రి ఐలయ్య, నంది నరేష్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాల సంఘం అధికార ప్రతినిధి కడమండ శ్రీహరి,టీమ్ అధ్యక్షులు బద్దం డానియల్, ఉపాధ్యక్షులు అందుగుల లింగయ్య,రఘు బాబు, దాసరి రాజు, జనవిజ్ఞాన పరిషత్ అధ్యక్షులు ఎరుకల లక్ష్మణ్ రావు, ఉపాధ్యకులు జూపాక పోషశీ,సీనియర్ జర్నలిస్ట్ మాదాసు రామ్మూర్తి, సహలదారులు పిట్టల వెంకటి, సీనియర్ జర్నలిస్ట్ మాదాసు రామ్మూర్తి,దాసరి రామస్వామి, నంది నగేష్,నూకల మొండి, పొన్నగంటి రాజయ్య జక్కుల నారాయణ, అందుగుల రాజేశం,దాసరి రమేష్, బొమ్మక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# నెలరోజుల పాటు 10వ తరగతి పరీక్షలు...

- **విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతోందా..?**

దొమ్మటి రాజేష్, పెద్దపల్లి ప్రతినిధి;

ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి (ఎస్ఎస్‌సీ) వార్షిక పరీక్షల టైమ్‌టేబుల్‌ను బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ తెలంగాణవిడుదల చేసింది. మార్చి--ఏప్రిల్ 2026లో జరిగే ఈ పరీక్షలు దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్నాయి. మార్చి 14న ప్రారంభమై, ఏప్రిల్ 16 వరకు పరీక్షల షెడ్యూల్ కొనసాగుతుంది.



పరీక్షల తేదీలు ఇలా...

మార్చి 14, 2026: ఫస్ట్ లాంగ్వేజ్
మార్చి 18: సెకండ్ లాంగ్వేజ్
మార్చి 23: థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 28: గణితం
ఏప్రిల్ 2: ఫిజికల్ సైన్స్
ఏప్రిల్ 7: బయాలజికల్ సైన్స్
ఏప్రిల్ 13: సోషల్ స్టడీస్
ఏప్రిల్ 15--16: ఎస్ఎస్‌సీ ఒకేషనల్ పేపర్లు

ప్రధాన సబ్జెక్టులన్నీ ఉదయం 9:30 నుంచి 12:30 వరకు నిర్వహించనున్నారు.

### గ్యాప్‌లు ఎక్కువ... ఒత్తిడి మరింత..?

ఈసారి ప్రతి సబ్జెక్టుకు ఒకే పరీక్షగా సరళీకరించినప్పటికీ, పరీక్షల మధ్య నాలుగు నుంచి ఐదు రోజుల విరామం ఇవ్వడం విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని పెంచే అవకాశముందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. గతంలో హిందీ మినహా మిగతా ప్రధాన సబ్జెక్టులకు రెండు పేపర్లు ఉండేవి. ఇప్పుడు ఒక్క పేపర్‌కే పరిమితం చేశారు. దీంతో సిలబస్ మొత్తం ఒకే రోజులో పరీక్షించబడుతోంది. దీనివల్ల చదువు భారం తగ్గలేదని, పైగా ఒక్క పేపర్‌లోనే పూర్తి సిలబస్ రావడం వల్ల టెన్షన్ పెరుగుతోందని విద్యార్థులు చెబుతున్నారు.



### నెలరోజుల పరీక్షల ప్రభావం..

దీర్ఘకాలిక పరీక్షా షెడ్యూల్ వల్ల విద్యార్థులు నిరంతర ఒత్తిడిలో ఉండే పరిస్థితి

ప్రతి పరీక్షకు ముందు మళ్లీ మళ్లీ రివిజన్ చేయాల్సిన అవసరం

పరీక్షల మధ్య గ్యాప్ ఉన్నా, ఆ విరామం విశ్రాంతి కంటే టెన్షన్‌కే దారితీస్తోంది

గ్రామీణ ప్రాంతాల్లో కోచింగ్ సౌకర్యాలు లేని విద్యార్థులకు మరింత ఆందోళన చెందుతున్నారు.

తల్లిదండ్రులు కూడా పరీక్షల వ్యవధి ఎక్కువ కావడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### నిపుణుల సూచనలు

విద్యా నిపుణుల అభిప్రాయం ప్రకారం

పరీక్షల మధ్య గ్యాప్‌లను సమతుల్యంగా ఉంచాలి

నెలరోజుల బదులు 15--20 రోజుల్లో పూర్తి చేసేలా ప్రణాళిక అవసరం

ఒత్తిడి నిర్వహణపై పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి.

సిలబస్ సరళీకరణ లక్ష్యంగా ఒకే పేపర్ విధానం అమలు చేసినప్పటికీ, పరీక్షల వ్యవధి నెలరోజులకు పైగా సాగడం విద్యార్థులకు మానసికంగా భారంగా మారుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

పరీక్షల నిర్వహణలో సమయపాలనతో పాటు, విద్యార్థుల మానసిక ఆరోగ్యం కూడా పరిగణనలోకి తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యావేత్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి 02 అక్షరం న్యూస్;

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన పి. ఓదెలు తనకు ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 48/38 లో వారసత్వంగా ఒక ఎకరం భూమి ఉందని, ఆ భూమి మరణించిన తన తండ్రి గారి పేరు మీద ఉందని, అట్టి భూమి తన పేరు మీద మార్చి పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథని కు రాస్తూ క్షేత్రస్థాయిలో విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం తిలక్ నగర్ కు చెందిన బి. శ్యామల తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం రంగంపల్లి కు చెందిన కే.కవిత తమ దివ్యంగులమని ఆ కోటాలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన బానోతు రాజేష్ నాయక్ సీఎం కప్పు క్రీడా పోటీలలో తన కుమారుడు బానోతు రెడ్యా నాయక్ కు గాయాలయిందని, అతని చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డివైఎస్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి హాజరైన రాహుల్ గాంధీ

- **డిసిసి అధ్యక్ష పదవి ఒక బాధ్యతాయుతమైన పదవి రాహుల్ గాంధీ.**
- **రాహుల్ గాంధీనీ కుటుంబ సమేతంగా కలిసిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.**




వికారాబాద్ జిల్లా/ వికారాబాద్ టౌన్ / మార్చ్ 2 / అక్షరం న్యూస్ – :

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుల శిక్షణ శిబిరం ను ఫిబ్రవరి 21 నుండి మార్చి 2 వరకు వికారాబాద్ లోని హరిత వ్యాలీలో ఏర్పాటు చేయడం జరిగినది. సోమవారం 2 వ తేదీ ముగింపు కార్యక్రమానికి పార్లమెంటు ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాన్యశ్రీ గౌరవ రాహుల్ గాంధీ రావడం జరిగింది. వారిని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ కుటుంబ సమేతంగా కలిసినారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడుతూ డిసిసి అధ్యక్ష పదవి అనేది ఒక బాధ్యతాయుతమైన పదవి అని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండుకుంటూ అనునిత్యం ప్రజలకై ప్రజా సంక్షేమానికై ప్రజా సమస్యలు తీర్చడంలో ముందు ఉంటూ అభివృద్ధికి దోహదపడాలని అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అండగా నిలవాలని రాజ్యాంగ వ్యతిరేక కార్యకలాపాలను పాటు పడే వారిని అనునిత్యం ఖండించాలని గాంధీ మార్గంలో నడుచుకుంటూ ప్రజలకు మేలు చేసే విధంగా అధ్యక్షులు ఉండాలని ఆశిస్తున్నాను అని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడాలని వారితో ప్రేమగా మేలగాలని మహిళలను గౌరవించుకుంటూ వారి అభివృద్ధికి పాటుపడాలని సూచన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షర్మిల, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి మాణిక్యం ఠాగూర్, మరియు విశ్వనాథన్, సచిన్ సావంత్, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జిలు పలక్ వర్మ , తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ డిసిసి అధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రతిభా పురస్కారాల ప్రదానం




పెద్దపల్లి ప్రతినిధి మార్చి 2 అక్షరం న్యూస్;

జిల్లా కలెక్టర్ సూచనల మేరకు పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న అన్ని విభాగాల సిబ్బందికి ప్రతినెల వారి పనితీరు ఆధారంగా "ప్రతిభా పురస్కారం" అందజేస్తున్నారు. మార్చి నెలకు గాను మహిళా నర్సింగ్ సహాయకురాలు శ్రీమతి ఎన్. మాధవి, పారిశుధ్య కార్మికురాలు శ్రీమతి బి. విజయ తమ తమ విభాగాల్లో విశేష సేవలు అందించినందుకు ఈ నెల ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. రోగులకు సమయానికి సేవలు అందించడం, విధుల్లో క్రమశిక్షణ పాటించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాల ఆధారంగా వీరిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. శ్రీధర్ మాట్లాడుతూ సిబ్బంది సేవాభావాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి నెలా ఈ పురస్కారాలు అందజేస్తున్నామని చెప్పారు. రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. విజయ్ కుమార్, నర్సింగ్ విభాగ అధికారి జమున మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నార

## పేద ప్రజల మనిషి దుద్దిల్ల శ్రీపాద రావు

- **పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య**




పెద్దపల్లి టౌన్ మార్చి 02 అక్షరం న్యూస్

మాజీ అసెంబ్లీ స్పీకర్ దివగంత దుద్దిల్ల శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య మాట్లాడుతూ శ్రీపాద రావు సర్పంచ్ నుండి మొదలుకొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ గా పనిచేసినటువంటి గొప్పమహానాయకుడు అని కొనియాడారు పేద ప్రజల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకై పాటుపడ్డారని అంతటి మహనీయుడిని ఈరోజు మనం స్మరించుకోవడం ఎంత అవసరమని వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడుస్తూ యువత వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని అన్నారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

- **.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి ప్రతినిధి, మార్చి- 02 అక్షరం న్యూస్;

మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో డిసిపి రాంరెడ్డి తోలి కలిసి పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు గారి జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'వరల్డ్ క్లాస్' టాలెంట్ కు సోషల్ మీడియా ఫిదా



టీ20 ప్రపంచకప్ 2026లో సంజూ సామ్సన్ మెరిశాడు. సూపర్-8లో భాగంగా వెస్టిండీస్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో సంజూ అదరగొట్టాడు. అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. 196 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సంజూ ఆడిన వీరోచిత ఇన్నింగ్స్ భారత్‌ను విజయతీరాలకు చేర్చడమే కాకుండా, అతనికి ఉన్న 'వరల్డ్ క్లాస్' టాలెంట్‌ను మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ మ్యాచ్‌లో సంజూ శాంసన్ కేవలం 50 బంతుల్లోనే 12 ఫోర్లు, 4 సిక్సర్ల సహాయంతో 97 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. కేవలం 3 పరుగుల దూరంలో సెంచరీ మిస్ అయినప్పటికీ, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ క్రమంలో టీ20 ప్రపంచకప్‌లో విజయవంతమైన ఛేజింగ్‌లో భారత్ తరపున అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన విరాట్ కోహ్లీ (82బి) రికార్డును సంజూ అధిగమించారు.సంజూ అద్భుత ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్ వద్ద భావోద్వేగ దృశ్యాలు కనిపించాయి. టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ స్వయంగా వచ్చి సంజూను గట్టిగా హత్తుకుని అభినందించారు. "సంజూ ఒక అసాధారణ ఆటగాడని మాకు తెలుసు, సరైన సమయంలో అతను జట్టును ఆదుకున్నాడు" అని గంభీర్ కొనియాడారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మైదానంలోనే తన టోపీ తీసి సంజూకు వందనం చేస్తూ తన గౌరవాన్ని చాటుకున్నారు. మ్యాచ్ అనంతరం బీసీసీఐ షేర్ చేసిన ఒక వీడియోలో, సూర్యకుమార్ యాదవ్ తనను అమితంగా ప్రశంసిస్తుంటే సంజూ శాంసన్ సరదాగా స్పందించారు.

## షాక్ ఆటగాళ్లకు ఫైన్ వేసిన పీసీబీ!

2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రదర్శన చాలా నిరాశపరిచింది. దీని పరిణామాలు ఆటగాళ్లపై గట్టిగానే ఉంటోంది. పాకిస్తాన్ జట్టు పేలవమైన ప్రదర్శనకు సంబంధించి పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) కఠిన చర్యలు తీసుకుంది. ప్రతి ఆటగాడికి జరిమానా విధించాలని పీసీబీ నిర్ణయించింది. పాకిస్తాన్ జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమించిన తర్వాత ఈ శిక్ష వేశారు. ఇందులో ప్రత్యేకత ఏమిటంటే, పీసీబీ స్వయంగా ఆటగాళ్ల నుంచి ఈ మొత్తాన్ని వసూలు చేస్తుంది, ఇది చాలా ఆశ్చర్యకరమైన నిర్ణయంగా కూడా చెబుతున్నారు. 2026 టీ20 ప్రపంచ కప్‌లో సూపర్ 8 రౌండ్ నుంచి పాకిస్తాన్ నిష్క్రమించింది. పాకిస్తాన్ సెమీ-ఫైనల్‌కు చేరుకోలేకపోయిన వరుసగా ఇది నాల్గో ఐసీసీ టోర్నమెంట్. అందుకే పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కఠినమైన చర్యలు తీసుకుంది. మీడియా నివేదికల ప్రకారం, పీసీబీ ప్రతి ఆటగాడికి 5 మిలియన్ పాకిస్తానీ రూపాయలు (సుమారు 1.6 మిలియన్ భారతీయ రూపాయలు) జరిమానా విధించింది. ఈ జరిమానా ప్రపంచ కప్‌లో పాల్గొన్న జట్టు సభ్యులందరికీ వర్తిస్తుంది. ముఖ్యంగా జట్టు ఇప్పటికే విమర్శలను ఎదుర్కొంటున్నందున, పాకిస్తాన్ క్రికెటర్లకు ఇది భారీ మొత్తం అని చెప్పవచ్చు. ఈ మొత్తాన్ని పీసీబీ స్వయంగా తిరిగి తీసుకోనుంది. ఆటగాళ్లు తమ జీతాలు, మ్యాచ్ ఫీజులు లేదా ఇతర చెల్లింపుల నుంచి తగ్గింపులను భరించాల్సి ఉంటుంది. శ్రీలంకలో జరిగిన టీ20 ప్రపంచ కప్2026 లో పాకిస్తాన్ తన అన్ని మ్యాచ్‌లు ఆడింది, కానీ దీనిని సద్వినియోగం చేసుకోలేకపోయింది. వారు నెదర్లాండ్స్‌ను మూడు వికెట్ల తేడాతో ఓడించడం ద్వారా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అయితే, ఆ మ్యాచ్‌లో కూడా వారు తృటిలో ఓటమిని తప్పించుకున్నారు. ఆ తర్వాత వారు యూఎస్ఏ పై 32 పరుగుల తేడాతో గెలిచారు, కానీ టీమ్ ఇండియాపై 61 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత వారు ఏదో విధంగా సూపర్ 8లోకి ప్రవేశించారు. అయితే, సూపర్ 8లలో వారి ప్రదర్శన అంతగా ఆకట్టుకోలేదు. వర్షం కారణంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ రద్దు అయిన తర్వాత, వారు ఇంగ్లాండ్ చేతిలో రెండు వికెట్ల తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత వారు శ్రీలంకపై గెలిచారు, కానీ నెట్ రన్ రేట్ కారణంగా సెమీ-ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయారు.

## సంజూ శాంసన్.. కోహ్లీ, రోహిత్ రికార్డ్ బద్దలు!

టీమిండియా విధ్వంసకర బ్యాటర్ సంజూ శాంసన్ చరిత్ర సృష్టించాడు. టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే ఛేజింగ్‌లో అత్యధిక వ్యక్తిగత పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. అలాగే టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధిక బౌండరీలు బాదిన ఆటగాడిగా కూడా సంజూ శాంసన్ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల రికార్డులను సంజూ శాంసన్ అధిగమించాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో భాగంగా వెస్టిండీస్‌తో కోల్‌కతా వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్ (50 బంతుల్లో 12 ఫోర్లు, 4 సిక్స్‌లతో 97 నాటౌట్) అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటి వరకు టీ20 ప్రపంచకప్ ఛేజింగ్‌లో టాప్ స్కోర్ కోహ్లీ పేరిట ఉండేది. అతను టీ20 ప్రపంచకప్ 2022లో పాకిస్థాన్‌పై, 2016 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై ఛేజింగ్‌లో 82 పరుగులు చేశాడు.సంజూ శాంసన్ తరహాలోనే ఈ రెండు మ్యాచ్‌ల్లో కోహ్లీ భారత్‌కు విజయాన్నందించాడు. తాజా మ్యాచ్‌లో సంజూ 97 పరు గులతో అజేయంగా నిలిచి కోహ్లీని వెనక్కినెట్టాడు. ఈ మ్యాచ్‌లో 16 బౌండరీలతో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లో అత్యధిక బౌండరీలు బాదిన రోహిత్ శర్మ(15)ను రికార్డును అధిగమించాడు.రోహిత్ శర్మ 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై 7 ఫోర్లు, 8 సిక్సర్లతో 15 బౌండరీలు బాదగా.. సంజూ శాంసన్ తాజా ఇన్నింగ్స్‌లో 12 ఫోర్లు, 4 సిక్సర్లతో మొత్తం 16 బౌండరీలు బాది హిట్ మ్యాన్‌ను అధిగమిం చాడు. సురేశ్ రైనా తర్వాత టీ20 ప్రపంచకప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ కలిగిన రెండో భారత బ్యాటర్‌గా సంజూ శాంసన్ నిలిచాడు. 2010 టీ20 ప్రపంచకప్‌లో సురేష్ రైనా(60 బంతుల్లో 101) సౌతాఫ్రికాపై సెంచరీతో చెలరేగాడు. పొట్టి ప్రపంచకప్‌లో భారత్ తరఫున సెంచరీ బాదిన ఏకైక బ్యాటర్ కూడా సురేష్ రైనానే.

# భారత్‌ను ఢీకొట్టనున్న ఇంగ్లాండ్

- మొదటి గ్రూప్ నుండి భారత్, దక్షిణాఫ్రికా
- రెండో గ్రూప్ నుండి ఇంగ్లాండ్, న్యూజిలాండ్
- సెమీఫైనల్స్ చేరిన నాలుగు జట్లు




టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ చేరిన నాలుగు జట్లు ఖరారయ్యాయి. ఆదివారం రాత్రి కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో వెస్టిండీస్‌పై భారత జట్టు 5 వికెట్ల తేడాతో చారిత్రాత్మక విజయాన్ని అందుకుంది. ఓపెనర్ సంజూ శాంసన్ 97 పరుగుల అజేయ చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడి, ఇండియాను సెమీఫైనల్‌కు చేర్చారు. సెమీఫైనల్‌లో చోటు దక్కించుకున్న నాలుగో జట్టు భారత్. భారత్‌తో పాటు ఫైనల్-4 బెర్త్ దక్కించుకున్న మిగిలిన మూడు జట్లు ఏవి,




సెమీఫైనల్ మ్యాచ్‌లు ఎప్పుడు, ఎక్కడ జరుగుతాయో వివరాలు ఇక్కడ తెలుసుకోండి.భారత్, దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ జట్లు సెమీఫైనల్స్ చేరాయి. భారత్ కంటే ముందే దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్ సెమీఫైనల్‌లో తమ స్థానాలను ఖరారు చేసుకున్నాయి. సూపర్-8లోని మొదటి గ్రూప్ నుండి భారత్, దక్షిణాఫ్రికా జట్టు సెమీస్ చేరగా, రెండో గ్రూప్ నుండి ఇంగ్లాండ్, న్యూజిలాండ్ తుది-4లో చోటు దక్కించుకున్నాయి. ఆసియా నుంచి చాలా దేశాలు టోర్నీ ఆడినా కేవలం భారత్ మాత్రమే సెమీఫైనల్స్ చేరుకోవడం విశేషం. దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్ తమ తమ గ్రూపుల్లో అగ్రస్థానంలో నిలిచి సెమీఫైనల్ చేరుకున్నాయి. మార్చి 1న రాత్రి ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచులో ఇండియా ప్రత్యర్థి వెస్టిండీస్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్ 4లో చోటు దక్కించుకుంది. ఇక సూపర్-8 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు శ్రీలంకను 65 పరుగులు లేదా అంతకంటే ఎక్కువ తేడాతో ఓడించలేకపోవడంతో న్యూజిలాండ్ సెమీఫైనల్స్ చేరిందని తెలిసిందే. 2026 టీ20 వరల్డ్ కప్ మొదటి సెమీఫైనల్ మ్యాచ్ మార్చి 4న దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ మధ్య జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. ఇందులో విజేత తొలి ఫైనలిస్ట్ అవుతుంది. రెండో సెమీఫైనల్ మ్యాచ్ భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతుంది. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరగనుంది. రెండో ఫైనలిస్ట్ డిసైడ్ చేసే మ్యాచ్ ఇది.

# భారత్- ఆఫ్ఘనిస్తాన్ మధ్య తొలిసారి వన్డే సిరీస్

**2 దేశాల మధ్య ద్వైపాక్షిక వన్డే సిరీస్**

**3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ జూన్ 2026లో మొదలు**




టి20 వరల్డ్ కప్ 2026 మ్యాచ్‌లతో టీమిండియా బిజీగా ఉన్న సమయంలో బీసీసీఐ మరో కొత్త సిరీస్ ప్రకటించింది. భారత క్రికెట్ అభిమానులకు ముఖ్యమైన అప్డేట్ ఇచ్చింది. ఐపీఎల్ 2026 తర్వాత జూన్ నెలలో భారత జట్టు తన సొంత గడ్డపై ఒక కొత్త సవాలుకు సిద్ధం కానుంది. భారత్, ఆఫ్ఘనిస్తాన్‌తో తలపడబోతోంది. అయితే ఇది సాధారణ సిరీస్ మాత్రం కాదు. ఆ జట్టుకు గుర్తుండిపోయే మెమరీ ఇది. ఇది రెండు దేశాల మధ్య తొలి వన్డే సిరీస్ కావడంతో అఫ్గాన్ జట్టుకు ప్రాధాన్యత సంతరించుకుంది.టీమిండియా ఇప్పటివరకు ఆఫ్ఘనిస్తాన్‌తో ఐసీసీ టోర్నమెంట్లు, ఆసియా కప్ వంటి పెద్ద వేదికలపై వన్డే మ్యాచ్‌లు ఆడింది. కానీ 2 దేశాల మధ్య ఇప్పటి వరకు ఒక్క ద్వైపాక్షిక వన్డే సిరీస్ కూడా జరగలేదు. అందుకే జూన్ 2026లో జరగనున్న ఈ 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్ చరిత్రలో మొదటిసారిగా నమోదు కానుంది.ఈ పర్యటన ఏకైక టెస్ట్ మ్యాచ్‌తో ప్రారంభమవుతుంది. చండీగఢ్‌లో జూన్ 6 నుండి జూన్ 10 మధ్య రెండు జట్లు తొలి జట్టులో తలపడనున్నాయి. భారత్, ఆఫ్ఘనిస్తాన్ మధ్య ఇది ??రెండవ టెస్ట్ మ్యాచ్ మాత్రమే. అంతకుముందు రెండు జట్ల మధ్య 2018లో కేవలం ఒకే ఒక టెస్ట్ జరిగింది. 2018లో జరిగిన ఆ టెస్ట్ ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ చరిత్రలో మొట్టమొదటి టెస్ట్ మ్యాచ్ కావడం విశేషం. ఈ టెస్ట్ మ్యాచ్ తర్వాత జూన్ 14 నుండి భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య చారిత్రాత్మక వన్డే సిరీస్ కూడా జరగనుంది. దీని మొదటి మ్యాచ్ ధర్మశాలలో జరగనుండగా, రెండవ మ్యాచ్ లక్నో వేదికగా, మూడవ మ్యాచ్ చెన్నైలో నిర్వహించనున్నారు. ప్రపంచంలోని బలమైన జట్లలో ఒకటైన భారత్‌తో వారి స్వదేశంలో ఆడే అవకాశం రావడం ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లకు పెద్ద పరీక్షగా మారవచ్చు. కానీ వారికి ఇలాంటి సిరీస్ లు రావడం ఆఫ్గన్ క్రికెట్‌కు మేలు చేస్తుంది.మరోవైపు ఇండియాకు ఈ సిరీస్ 2027 వన్డే వరల్డ్ కప్ సన్నాహాల దిశగా మొదటి అడుగుగా భావిస్తున్నారు. స్వదేశంలో కొత్త వ్యూహాలను, ఆటగాళ్లను పరీక్షించడానికి ఇది ఒక మంచి అవకాశం కానుంది. ఈ సిరీస్‌లో భారత జట్టు అనుభవజ్ఞులైన ఆటగాళ్లు తిరిగి జట్టుతో చేరతారు. మాజీ కెప్టెన్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు మళ్లీ మైదానంలో దిగి ఆడనున్నారు. అయితే ఇప్పటి వరకు భారత జట్టును అధికారికంగా ప్రకటించలేదు. ఐపీఎల్ 2026 ముగిసిన తర్వాత సెలెక్టర్లు జట్టును ప్రకటించే అవకాశం ఉంది.

# అభిషేక్ త్వరగా అవుటవ్వడమే మంచిదైంది..

**టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్**



టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా సెమీఫైనల్‌కు దూసుకెళ్లినప్పటికీ, జట్టులోని కొందరు యువ ఆటగాళ్ల ఫామ్ ఇంకా ఆందోళనకరంగానే ఉంది. ముఖ్యంగా ఐపీఎల్‌లో సిక్సర్ల వర్షం కురిపించి, భారీ అంచనాలతో బరిలోకి దిగిన అభిషేక్ శర్మకు ఈ మెగా టోర్నీ ఒక పీడకలలా మారింది. జింబాబ్వేపై మెరుపు హాఫ్ సెంచరీతో ఆకట్టుకున్నప్పటికీ, ఆ తర్వాత జరిగిన మ్యాచ్‌ల్లో వరుసగా విఫలమవుతూ వస్తున్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన సూపర్ 8 పోరులో కేవలం 10 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్‌లోనే కాదు, ఫీల్డింగ్‌లో కూడా అభిషేక్ రెండు ఈజీ క్యాచ్‌లను చేజార్చి జట్టును ఇబ్బందుల్లోకి నెట్టాడు. అయితే అతడి వైఫల్యంపై టీమిండియా మాజీ కోచ్ అభిషేక్ నాయర్ చేసిన విశ్లేషణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అభిషేక్ శర్మ త్వరగా అవుట్ అవ్వడం టీమిండియాకే మేలు చేసిందని నాయర్ అనడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. సాధారణంగా ఏ కోచ్ అయినా తన ఆటగాడు అవుట్ అయితే బాధపడతాడు, కానీ నాయర్ మాత్రం అభిషేక్ శర్మ అవుట్ అవ్వడాన్ని సానుకూల కోణంలో చూశారు. టీ20 క్రికెట్ అనేది కేవలం ఎక్కువ పరుగులు చేయడం మాత్రమే కాదు, తక్కువ బంతుల్లో ఎక్కువ ఇంపాక్ట్ చూపించడం అని ఆయన అభిప్రాయపడ్డారు. వెస్టిండీస్‌తో మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 11 బంతులు ఆడి కేవలం 10 పరుగులు మాత్రమే చేశాడు. ఆ సమయంలో అతడు క్లీన్ హిట్టింగ్ చేయలేక స్ట్రగుల్ అవుతున్నట్లు కనిపించింది. ఒకవేళ అభిషేక్ అలాగే క్రీజులో ఉండి మరిన్ని బంతులు వృధా చేసి ఉంటే, రన్ రేట్ తగ్గిపోయేదని నాయర్ పేర్కొన్నారు. టీ20 ఫార్మాట్‌లో బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు లేదా బంతిని సరిగ్గా టైమ్ చేయలేనప్పుడు, త్వరగా అవుట్ అయిపోవడమే మంచిదని, దీనివల్ల తర్వాతి వచ్చే బ్యాటర్లకు ఎక్కువ సమయం దొరుకుతుందని ఆయన వివరించారు. అభిషేక్ నాయర్ తన వాదనను సమర్థిస్తూ షాయ్ హోప్ ఉదాహరణను కూడా ప్రస్తావించారు. వెస్టిండీస్ బ్యాటర్ షాయ్ హోప్ పవర్‌ప్లే అంతా ఆడి ఆ తర్వాత అవుట్ అయ్యాడని, అది ఆ జట్టుకు నష్టం కలిగించిందని గుర్తు చేశారు. అదే రీతిలో అభిషేక్ శర్మ కూడా 9 బంతుల్లో 9 పరుగులు చేస్తున్నప్పుడు మరింత సమయం తీసుకోవాలని చూడకుండా, షాట్లు ఆడబోయి అవుట్ అవ్వడం సరైన నిర్ణయమేనని నాయర్ అన్నారు. దీనివల్ల సంజు శాంసన్, తిలక్ వర్మ వంటి ఆటగాళ్లకు ఇన్నింగ్స్ నిర్మించడానికి తగినంత సమయం లభించిందని ఆయన విశ్లేషించారు. టీమిండియా గెలవాలంటే రన్ రేట్ పడిపోకుండా చూసుకోవడం ముఖ్యం కాబట్టి, అభిషేక్ శర్మ తన వికెట్ త్యాగం చేయడం జట్టుకే లాభం చేకూర్చిందని ఆయన చమత్కరించారు.

# సొంతూరు తుమ్మెన్‌పేట్‌లో విరోష్ దంపతులు

## తులసిపూజ..సత్యనారాయణస్వామి వ్రతం

వివాహానంతరం టాలీవుడ్ క్రేజీ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మిక స్వగ్రామానికి రావడంతో నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం తుమ్మెన్‌పేట గ్రామం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. నూతన దంపతుల రాకతో గ్రామంలో ఉత్సాహం వెల్లివిరిసింది. పెళ్లి తర్వాతి సంప్రదాయ ఆచారాల్లో భాగంగా ఈ జంట డప్పు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా గ్రామంలోకి ప్రవేశించారు. అనంతరం తులసిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సత్యనారాయణ స్వామి వ్రతంలో ఆసీనులై, కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకను ప్రత్యక్షంగా వీక్షించేందుకు అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నేతలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 400 మందికి పైగా ఆహ్వానితులు హాజరైనట్లు సమాచారం. విజయ్-రష్మికలను ఒక్కసారి చూడాలనే ఆశతో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు భారీగా చేరుకున్నారు. తమ అభిమాన నటులు సొంత ఊరిలో ఇంత సాదాసీదాగా, సంప్రదాయ బద్ధంగా వేడుకలు జరుపుకోవడం చూసి అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని వీధులన్నీ జనంతో కళకళలాడాయి. స్టార్ కపుల్ రాక నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు. వారి నివాసం వద్ద ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది కఠిన ఆంక్షలు అమలు చేస్తున్నారు. ముందస్తు పాసులు ఉన్న వారినే లోపలికి అనుమతించారు. అచ్చంపేట డీఎస్పీ పల్లె శ్రీనివాస్ నేతృత్వంలో సీఐ నాగరాజు, బల్మూరు ఎస్సై రాజేందర్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. టాలీవుడ్‌లో సెన్సేషన్‌గా నిలిచిన ఈ జంట తమ స్వగ్రామంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలు, ఫోటోలు అభిమానుల్లో విపరీతంగా షేర్ అవుతూ ట్రెండ్ అవుతున్నాయి.




# ఉగాదికి విశ్వంభర స్పెషల్ గ్లింప్స్

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'విశ్వంభర'పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. దర్శకుడు వశిష్ట ఈ సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తుండగా,యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తోంది. ఈ చిత్రంలో త్రిష, ఆషిక రంగనాథ్ కథానాయికలుగా నటిస్తున్నారు. సంగీతాన్ని ఎంఎం కీరవాణి అందిస్తుండగా, ఛాయాగ్రహణ బాధ్యతలు చోటా కే నాయుడు నిర్వహిస్తున్నారు. విజువల్‌గా తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ చిత్రం అత్యాధునిక సాంకేతికతతో రూపొందుతోంది. షూటింగ్ పూర్తయినప్పటికీ 'విశ్వంభర' విడుదల కొంతకాలంగా వాయిదా పడుతోంది. ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని తెలుస్తోంది. అత్యున్నత స్థాయి సీజీ వర్క్ అవసరం కావడంతో ఎక్కడా రాజీ పడకుండా మేకర్స్ సమయం తీసుకుంటున్నారు. టీజర్‌లోని కొన్ని గ్రాఫిక్స్‌పై సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలను సీరియస్‌గా తీసుకుని రీ-వర్క్ కూడా చేపట్టినట్లు సమాచారం. ఈ చిత్రంలో వీఎఫ్ఎక్స్‌కే దాదాపు రూ.75 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారనే వార్తలు ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఉగాది సందర్భంగా 'విశ్వంభర' స్పెషల్ గ్లింప్స్ విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే గ్లింప్స్‌తో పాటు అధికారిక రిలీజ్ డేట్ ప్రకటించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే టీజర్‌తో మంచి క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రం, కొత్త గ్లింప్స్‌తో అంచనాలను మరింత పెంచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. కథ విషయానికి వస్తే, 'విశ్వంభర' 14 లోకాల కాన్సెప్ట్ చుట్టూ తిరిగే ఫాంటసీ అడ్వెంచర్‌గా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. పౌరాణికంగా చెప్పబడే ఊర్ధ్వ లోకాలు, అధో లోకాల నేపథ్యంతో కథ సాగుతుందని, వీటికి మించి ఉన్న 'విశ్వంభర' అనే ప్రత్యేక లోకాన్ని చేరుకోవడానికి హీరో చేసే సాహస యాత్ర ప్రధాన కథాంశమని ప్రచారం. ఈ స్టోరీ లైన్ మెగా అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇటీవల జరిగిన ఓ ప్రమోషనల్ ఈవెంట్‌లో నిర్మాత ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ థియేట్రికల్ ట్రైలర్ ఇప్పటికే సిద్ధంగా ఉందని తెలిపారు. టీజర్‌లో చూసిన విజువల్స్‌తో పోలిస్తే ట్రైలర్ పూర్తిగా భిన్నంగా, మైండ్ బ్లోయింగ్ అనుభూతిని ఇస్తుందని ఆయన వ్యాఖ్యానించడంతో అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. టీజర్‌పై వచ్చిన విమర్శలకు ట్రైలర్‌తో గట్టి సమాధానం ఇవ్వాలన్నదే యూనిట్ లక్ష్యమని తెలుస్తోంది.





## స్పిరిట్ నుంచి ప్రకాశ్ రాజ్ ఔట్

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ ప్రాజెక్ట్ స్పిరిట్. యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ షూటింగ్ ఇప్పటికే మొదలైంది. కాగా ఈ చిత్రంలో విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటిస్తున్నట్టు వార్తలు వచ్చాయి. అయితే స్పిరిట్ షూటింగ్‌ను తాను ఇంకా మొదలుపెట్టలేదని క్లారిటీ కూడా ఇచ్చాడు ప్రకాశ్ రాజ్. ఇదిలా ఉంటే మరోవైపు ఎవరూ ఊహించని విధంగా బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్ లుక్‌ను షేర్ చేశారు. ఈ నేపథ్యంలో తాజా పుకారు ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. మేకర్స్ ప్రకాశ్ రాజ్ పేరు ట్యాగ్ చేయకపోయే సరికి దాదాపు స్పిరిట్ నుంచి తప్పుకున్నట్టేనంటూ కొత్త వార్త తెరపైకి వచ్చింది. రాజకీయాలకు సంబంధించిన కామెంట్స్ చేయడం సినిమాపై ప్రభావం చూపించే అవకాశం ఉందని సందీప్ రెడ్డి వంగా ప్రకాశ్ రాజ్‌కు చెప్పాడట. అయితే కామెంట్స్ చేయడం గురించి ప్రకాశ్ రాజ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి ఎలాంటి హామీనివ్వకపోవడంతో ఈ సినిమా నుంచి ప్రకాశ్ రాజ్ తప్పించి వివేక్ ఒబెరాయ్‌ను తీసుకున్నట్టు వార్తలు వస్తున్నాయి. కానీ ఈ వార్తలపై మేకర్స్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది.




## ఉస్తాద్ నుంచి పవన్ మరో లుక్






పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ హరీష్ శంకర్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్నది. ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్రలో నటిస్తోంది. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన దేఖ్ లేంగే సాలా, సాంగ్స్ నెట్టింట వైరల్ అవుతున్నారు. మేకర్స్ ఏదో ఒక ప్రమోషనల్ మెటీరియల్ రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. తాజాగా రిలీజ్ చేసిన లుక్‌లో ఉస్తాద్ భగత్ సింగ్‌గా పవన్ కల్యాణ్ తన దైన స్టైల్‌లో చైర్‌పై కూర్చొని ఛిల్ అవుట్ మూడ్‌లో ఉండటం చూడొచ్చు. ఈ స్టిల్ చూస్తుంటే అభిమానులు ఆశించే ఎంటర్‌టైన్‌మెంట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో పుష్కలంగా ఉండబోతున్నట్టు హరీష్ శంకర్ హింట్ ఇచ్చేస్తున్నాడు. తాజా లుక్ అభిమానులు, మూవీ లవర్స్‌లో మరింత హైప్ పెంచేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేసిన ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ పవన్ కల్యాణ్ చెబుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచుతున్నాయి.గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

## టాక్సిస్‌లో తబాహి సాంగ్ విడుదల




కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం యష్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనుందనే విశ్వాసం అభిమానుల్లో కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై హైప్‌ను అమాంతం పెంచేసింది. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'తబాహి'ను మేకర్స్ విడుదల చేశారు. అయితే కేవలం ఆడియో రూపంలో మాత్రమే సాంగ్ విడుదల కావడంతో ఫ్యాన్స్ కొంత నిరాశ వ్యక్తం చేస్తున్నారు. విజువల్ ప్రెజెంటేషన్ కోసం ఎదురు చూసిన అభిమానులకు లిరికల్ లేదా వీడియో సాంగ్ రాకపోవడం చిన్న నిరుత్సాహమే అయినప్పటికీ, పాట మాత్రం మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. ఈ సాంగ్‌ను పాన్ ఇండియా స్థాయిలో అన్ని ప్రధాన భాషల్లో విడుదల చేశారు. తెలుగులో ఈ పాటకు ప్రముఖ లిరిసిస్ట్ రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించగా, సంగీత దర్శకుడు విశాల్ మిశ్రా స్వరపరచి స్వయంగా ఆలపించారు. మ్యూజిక్‌లో యాక్షన్ మూడ్, ఎమోషనల్ అండర్‌టోన్ కలగలిపిన శైలి కనిపిస్తోందని సంగీత ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. 'టాక్సిక్'లో యష్‌కు జోడీగా కియారా అద్వాని నటిస్తుండగా, కీలక పాత్రల్లో నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్, టోవినో థామస్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ తారాగణం సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. మొత్తానికి 'తబాహి' సాంగ్‌తో 'టాక్సిక్' మ్యూజికల్ జర్నీ ప్రారంభమైంది. త్వరలో విజువల్ సాంగ్ విడుదలైతే అంచనాలు మరింత పెరగడం ఖాయం.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609